


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 25, జూన్ 2025 | 16 పేజీలు


## అధికారులారా... ఈ రహదారి దుస్థితి చూడండి



భద్రాచలం వెళ్లాలంటే వయా ఏటూరునాగారమే...

# ఇంకెన్నాళ్ళు

2 లో..

## అధికారుల నిరక్ష్యమా...

## పాలకుల శాపమా...?

### యాకన్నగూడెంలో ప్రయాణికులు, వాహనదారుల చింత..

రాళ్లవాగు వంతెన దగ్గర ప్రయాణికులు ఇక్కట్లు..

బురదలో జర్రున జారీ పోతున్న వాహనాలు... అత్యవసర పరిస్థితులలో 108 రాక కష్టమే..

మన్యంలో రహదారులకు ఇప్పట్లో మహర్దశ లేనట్టే కనిపిస్తోంది.. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నామంటున్న అధికారుల ఊకదంపుడు ఉపన్యాసాలను ఏజెన్సీ ప్రాంత వాసులు ఎద్దేవా చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమొ... లేక పాలకుల శాపమోగానీ వాజేడు, వెంకటాపురం, భద్రాచలంలను కలిపే ప్రధాన రహదారి మట్టి కొట్టుకుపోయి బురద మాగాణిని తలపిస్తుంది. జనవరి నెల ప్రారంభంలో రాళ్ల వాగు వంతెన కుంగిన ఘటన పాఠకులకు విధితమే..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త

## ఈ సబ్‌డివిజన్ కార్యాలయం

# పేరుకేనా!?

పనులన్నీ జిల్లా కేంద్రంలోనే ఈ కార్యాలయం కోసం వెతుక్కోవాల్సిందే స్వంత డబ్బు వెచ్చించి అద్దె భవనం



2 లో..

గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త

ఓ కాంపౌండ్ లోపల రెండు చిన్నపాటి గదులు...గది ముందు కార్యాలయం పేరు రాసి అంటించిన పేపర్...లోపల ఖాళీగా దర్శనమిచ్చే కుర్చీలు...వెరసి అది గూడూరు ఐబి సబ్‌డివిజన్ కార్యాలయం. ఒకప్పుడు ఐబి సెక్షన్ కార్యాలయానికే పరిమితమై ఉన్న గూడూరు నాలుగేళ్ల క్రితం సబ్‌డివిజన్ స్థాయికి అభివృద్ధి చెందినా కార్యాలయ నిర్వహణ మాత్రం ఆ స్థాయికి చేరకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. నీటి పారుదలశాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా చేపట్టిన మార్పులు, చేర్పుల అనంతరం గూడూరును సబ్‌డివిజన్ చేసారు.



వివరాలు 2వ పేజీలో...

## భద్రంగా భూగర్భ జలాలు


శ్రీ రస్తు | శ్రీ శుభమస్తు | అవిఘ్నమస్తు

NEW LIFE LINE

ప్రారంభోత్సవ ఆహ్వానము

ది. 25-06-2025 బుధవారం ఉదయం గం|| 10-00 లకు మా నూతన

న్యూ లైఫ్‌లైన్ క్రిటికల్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

ప్రారంభోత్సవము జరుగును..

ప్రారంభకులు :

గౌ|| శ్రీమతి మామిడాల యశశ్విని రెడ్డి గారు

శాసన సభ్యురాలు - పాలకుర్తి నియోజకవర్గం

గౌ|| శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు

టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ



ముఖ్య అతిధులు

గౌ|| డా|| రవి రాథోడ్ గారు, D.M. & H.O, మహబుబాబాద్

గౌ|| డా|| సుధీర్‌రెడ్డి గారు, Deputy D.M. & H.O, మహబుబాబాద్

గౌరవ అతిధులు:

గౌ|| డా|| కె. రాజేందర్ రెడ్డి గారు M.B.B.S, సీనియర్ ప్రాక్టీషనర్

గౌ|| డా|| యాదగిరి రెడ్డి గారు M.B.B.S, సీనియర్ ప్రాక్టీషనర్

కావున తామందరిని హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.

ఆహ్వానించువారు :

గౌ|| డా|| గుగులోతు సురేష్ నాయక్

M.B.B.S, M.D, General Physician & Diabetologist



న్యూ లైఫ్‌లైన్ క్రిటికల్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

మన గ్రోమోర్ ప్రక్కన, మెయిన్‌రోడ్ - తొర్రూరు, సెల్ : 8179827368

# ఇంకెన్నాళ్ళు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త :** మన్యంలో రహదారులకు ఇప్పట్లో మహర్దశ లేనట్టే కనిపిస్తోంది.. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నామంటున్న అధికారుల ఊకదంపుడు ఉపన్యాసాలను ఏజెన్సీ ప్రాంత వాసులు ఎద్దేవా చేస్తున్నారు. అధికారుల నిరక్ష యమ్లో... లేక పాలకుల శాపమోగానీ వాజేడు, వెంకటాపురం, భద్రాచలంలను కలిపే ప్రధాన రహదారి మట్టి కొట్టుకుపోయి బురద మాగాణిని తలపిస్తుంది.జనవరి నెల ప్రారంభంలో రాళ్ల వాగు వంతెన కుంగిన ఘటన పాఠకులకు విధితమే..ఆ క్రమంలో ఆర్ అండ్ బి అధికారులు రాళ్ల వాగు వంతెన పునరుద్ధరణకు చేసిన హంగామా అంతా అంతా కాదు. ఆ గ్రామంలో అనతి కాలంలోనే ఆర్ అండ్ బి శాఖ అధికారులు ప్రత్యేకత రోజుకి రాళ్ల వాగు వంతెన నిర్మాణానికి వేగంగా అడుగులు వేస్తారని ప్రజలు, ప్రయాణికులు ఆశపడ్డారు. రాళ్ల వాగు వంతెన కుంగి ఆరు నెలలు గడుస్తున్న పనులు నత్త నడకన ముందుకు సాగకపోవడంతో ఏజెన్సీ ప్రాంత సమస్యలపై అధికారులు ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో ఈ ఘటనే నిదర్శనంగా నిలుస్తుందని ప్రజలు అధికారుల తీరును విమర్శిస్తున్నారు.తాత్కాలికంగా ఏర్పాటుచేసిన మట్టి దారి వర్షాలకు బురద మాయంగా మారి ప్రయాణానికి తీవ్ర ఆటంకంగా మారింది.ఈ క్రమంలోఅంతర్రాష్ట్ర సరిహద్దులను కలిపి ఈ ఆర్అండ్ బీ రహదారిలో ప్రయాణికుల కష్టాలు చెప్పనలవి కాదు. నిత్యం ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు,వాహనదారులు పాలిట నరకప్రాయంగా మారాయి. కుంగిన రాళ్లవాగు వంతెన పునరుద్ధరణ పనులు నెమ్మదిగా సాగుతున్నాయి.తాత్కాలిక మట్టి దారే వాహనదారులకు దిక్కుగా మారడం.. వర్షాకాలం ప్రారంభంతో ఈ మార్గంలో ప్రయాణం అంటేనే నరకానికి నకలుగా కనబడుతున్నాయి.గత వారం రోజులుగా కురుస్తున్న చినుకుల చిత్తడికి బురదగా మారి రవాణాకు ఆటంకం కలుగుతోంది. రాళ్ల వాగు వంతెన పునరుద్ధరణ పనులు నెమ్మదిగా సాగడమే దీనికి అంతటికి కారణం అని ప్రజలు ఆరోపిస్తున్నారు.




**అధికారుల నిరక్ష్యమ్లా...పాలకుల శాపమా...?**

**అధికారులారా... ఈ రహదారి దుస్థితి చూడండి...**

**యాకన్నగూడెంలో ప్రయాణికులు, వాహనదారుల చింత..**

**రాళ్లవాగు వంతెన దగ్గర ప్రయాణికులు ఇక్కట్లు..**

**ఈ రహదారిలో ప్రయాణం నరకయాతనే..**

**బురదలో జర్రున జారీ పోతున్న వాహనాలు...**

**అత్యవసర పరిస్థితులలో 108 రాక కష్టమే..**

**భద్రాచలం వెళ్లాలంటే వయా ఏటూరునాగారమే...**



## ప్రయాణికులు అవస్థలు చెప్పనలవి కాదు.

## గంప.రాంబాబు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, వెంకటాపురం.

సుమారు 40 లక్షల వ్యయంతో చేపట్టిన రాళ్ల వాగు వంతెన పునరుద్ధరణ పనులు అధికారులు ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. రాళ్ల వాగు వంతెన నిర్మాణ పనుల నిర్వహణ తీరు నత్తే నయం అనే విధంగా ఉంది.అత్యవసర పరిస్థితులలో 108 వంటి వాహనాలు రావాలంటే ఈ ప్రాంతంలో ప్రయాణం కష్టతరమే. వానాకాలం సమీపించిన ఈ క్రమంలోహడావుడిగా నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ పనులలో నాణ్యత కనబడడం లేదు.అంతర్ రాష్ట్ర సరిహద్దులకు పెద్దదిక్కుగా ఉన్న ఈ ప్రధాన రహదారి పై ఈ దుస్థితికి కారణం అధికారుల నిరక్ష్యమ్లే.

## రాళ్లవాగు వంతెన పనులకు మోక్షం ఎప్పుడు..కుంజ.గంగ,మాజీ సర్పంచ్.



ఇసుక లారీలు ఇష్ట రాజ్యాంగ తిరగటం వలన రాళ్ల వాగు వంతెన దెబ్బతిన్నది.వాజేడు వెంకటాపురం వెళ్లాలన్న, భద్రాచలం వెళ్లాలన్న ప్రస్తుత పరిస్థితులలో ప్రయాణం సజావుగా సాగే పరిస్థితి లేదు. ఏటూరు నాగారం మీది నుండి భద్రాచలం వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. పిల్లలు, వృద్ధులు,గర్భిణీ స్త్రీలు ఈ రహదారిపై ప్రయాణం అంటేనే గజగజ వణికి పోతున్నారు.రాళ్ల వాగు వంతెన పనులకు మోక్షం ఎప్పుడు అనే ప్రశ్నకి అధికారుల దగ్గర సమాధానం లేదు.ఆర్ అండ్ బి అధికారులు చిత్తశుద్ధితో రాళ్ల వాగు వంతెన నిర్మాణ పనులు చేపడం లేదు.స్థానిక నాయకులు ప్రజా సమస్యలను పక్కకు పెట్టి మేమంటే మేమే అని గొప్పలకు పోతున్నారు.కానీ ఒక్కరు కూడా రాళ్లవాగు వంతెన పనులు వేగంగా చేయించడానికి శ్రద్ధ చూపలేదు. రానున్న స్థానిక ఎన్నికలలో వారి ఒంటెద్దు పోకడలకి పరాభవం తప్పదు.



# భద్రంగా భూగర్భ జలాలు

### – స్పెషల్‌డ్రైవ్‌తో జనగామలో జలనిధి
### – మన జిల్లా మననీరు పోస్టర్ ఆవిష్కరణ
### – జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** భూగర్భ జిల్లా వనరుల సంరక్షణకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లుగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తక్కువఖర్చుతో ఇంకుడు గుంతల నిర్మాణం, మ్యాజిక్ సోక్ పిట్స్, ఫారామ్ పాండ్ నిర్మాణాలకు సంబందించిన పోస్టర్‌ని స్టేషన్‌ఘనపూర్ శాసనసభ్యులు కడియంశ్రీహరి, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టరేట్‌లోని కాన్ఫెరెన్స్ హాల్‌లో కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలసంరక్షణ అందరి బాధ్యత అన్నారు. జిల్లా గ్రామీణభివృద్ధిశాఖ ద్వారా స్పెషల్ డ్రైవ్‌ని చేపట్టి జిల్లాలో భూగర్భ జలాలను పెంపోందిస్తున్నమన్నారు. ఇందులో భాగంగా మొట్టమొదటగా జిల్లా కలెక్టరేట్‌లో ఇంకుడు గుంత నిర్మాణం ప్రారంభించామన్నారు. జిల్లాలోని ప్రతీఇంటిలో ఇంకుడు గుంత నిర్మాణం ఉండాలన్నారు. వాటితోపాటు మ్యాజిక్ సోక్ పిట్స్, ఫారామ్ పాండ్, రూఫ్‌వాటర్ హార్వెస్టింగ్ స్ట్రాక్చర్, బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రాక్చర్‌లు ఉండాలన్నారు.వివిధ శాఖల అధికారులు కూడా వారిపరిధిలో భూగర్భ జలాల సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు.భూగర్భ జలాలను సంరక్షించడంతోపాటు ప్రతీనీటి బొట్టు వృధా కాకుండా చుస్తే భవిష్యత్‌లో మనకు నీటి కొరత ఉండదన్నారు.

# ఈ సబ్‌డివిజన్ కార్యాలయం పేరుకేనా!?

### పనులన్నీ జిల్లా కేంద్రంలోనే
### ఈ కార్యాలయం కోసం వెతుక్కోవాల్సిందే
### స్వంత డబ్బు వెచ్చించి అద్దె భవనం

**గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త :** ఓ కాంపౌండ్ లోపల రెండు చిన్నపాటి గదులు...గది ముందు కార్యాలయం పేరు రాసి అంటించిన పేపర్...లోపల ఖాళీగా దర్శనమిచ్చే కుర్చీలు...వెరసి అది గూడూరు ఐబి సబ్‌డివిజన్ కార్యాలయం. ఒకప్పుడు ఐబి సెక్షన్ కార్యాలయానికే పరిమితమై ఉన్న గూడూరు నాలుగేళ్ల క్రితం సబ్‌డివిజన్ స్థాయికి అభివృద్ధి చెందినా కార్యాలయ నిర్వహణ మాత్రం ఆ స్థాయికి చేరకపోవడం ఆశ్యర్యాన్ని కలిగిస్తుంది. నీటి పారుదలశాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా చేపట్టిన మార్పులు, చేర్పుల అనంతరం గూడూరును సబ్‌డివిజన్ చేసారు. ఒక గూడూరు మండల పరిధికి మాత్రమే సబ్‌డివిజన్ ఏర్పాటు చేయగా ఇక్కడ ఒక డిప్యూటీ ఎక్స్‌గ్యూటివ్ ఇంజనీయర్‌తో పాటు ముగ్గురు ఎఇలు, ఒక జూనియర్ అసిస్టెంట్, ఒక వర్క్‌ఇన్‌స్పెక్టర్, ఒక అటెండర్, ఒక లస్కర్‌ను ఈ కార్యాలయానికి కేటాయించారు. సుమారు ఐదేళ్ల క్రితం ఇక్కడ సబ్‌డివిజన్ కార్యాలయం మంజూరైనప్పటికీ ప్రభుత్వ పరంగా కార్యాలయ నిర్వహణకు భవనసముదాయం కేటాయించకపోవడంతో పేరుకే సబ్‌డివిజన కేంద్రంగా ఉండిపోయింది. జిల్లా కేంద్రంలోనే కార్యాలయ నిర్వహణ కొనసాగించారు. ఆ తర్వాత కొంతకాలానికి పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఒక అద్దెభవనంలో సబ్‌డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేసినప్పటికీ అది మూన్నాళ్లముచ్చటగానే ఉండిపోయింది. ఆ తర్వాత మళ్లీ కొన్ని ఒత్తిళ్ల నేపథ్యంలో పట్టణంలోని నెక్కొండ దారికి సమీపంలోని చిన్నపాటి రెండు గదులతో ఉన్న అద్దెభవనంలో ఈ కార్యాలయం ఏర్పాటు చేసారు. అయితే కార్యాలయానికి సంబంధించిన నేమ్‌బోర్డు కూడా రోడ్డున పోయేవారికి బయటకు కనిపించే విధంగా పెట్టకుండా గది ద్వారం పక్కన ఓ పేపర్‌పై ముద్రించి అంటించిపెట్టారు. కాంపౌండ్‌లోనికి వెళ్లే వరకు కూడా అది కార్యాలయ భవనమని తెలియని పరిస్థితి ఉందని, కొత్తవారెవరైనా అవసరం ఉండి వస్తే ఈ కార్యాలయం కొరకు వెతుక్కోవలసిందేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## దఫ్తర్ ఇక్కడైనా పనులన్నీ జిల్లా కేంద్రంలోనే....

ఐబి సబ్‌డివిజన్ కార్యాలయం ఇక్కడ ఉన్నప్పటికీ దీని నిర్వహణకు సంబంధించిన పనులన్నీ జిల్లా కేంద్రంలోని ఐబి కార్యాలయానికి పరిమితమై కొనసాగుతాయంటున్నారు. మండలంలో పెద్దవి, చిన్నవి కలిపి చెరువులు, కుంటలు వంద వరకు ఉంటాయి. స్థానిక ఐబి సబ్‌డివిజన్ అధికారులు వీటి పర్యవేక్షణ భాధ్యత నిర్వహించాల్సి ఉంటుంది. అయితే పూర్తి స్థాయిలో ఇక్కడ సబ్‌డివిజన్ కార్యాలయాన్ని నిర్వహించేందుకు అవసరమైన భవన సముదాయాన్ని కేటాయించడంలో కాని, ఆ స్థాయిలో కార్యాలయ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయడం కాని ప్రభుత్వ పరంగా ఇంతవరకు కార్యరూపం దాల్చకపోవడంతో ఇక్కడి నిర్వహణ పనులన్నీ జిల్లా కేంద్రంలోనే కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఫలితంగా ఇక్కడి కార్యాలయంలో ఒక లష్కర్‌తో పాటు అప్పుడప్పుడు ఓ వర్క్‌ఇన్స్‌పెక్టర్ మాత్రం అందుబాటులో ఉంటారు. కార్యాలయ పని వేళల్లో సోమవారం ఈ కార్యాలయాన్ని 'ప్రభాతవార్త' సందర్శించిన సమయంలో ఒక లష్కర్ మాత్రమే విధి నిర్వహణలో ఉన్నారు. మిగతా వారంతా మానుకోట ఆఫీస్‌లో ఉన్నారని చెప్పడం గమనార్హం. ముగ్గురు ఎఇల్లో ఒక ఎఇ మాత్రం స్థానికంగా గది అద్దెకు తీసుకొని ఉంటున్నట్లు తెలిసింది. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభమైన తరుణంలో చెరువులు, కుంటల పర్యవేక్షణ అనివార్యంగా ఉంటుంది. మండలంలో కొన్ని చోట్ల ఆయా ప్రాంతాల రైతుల అభ్యర్థనల మేరకు రెండు చెరువుల మత్తళ్లు, తూములు, ఓ కట్టుకాలువకు మరమ్మతుల దిశగా చర్యలు చేపట్టినప్పటికీ ఇంకా కొన్ని చెరువులు, కుంటల కట్టలు, తూములు, మత్తళ్లు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందన్న ప్రతిపాదనలు కూడా రైతుల నుండి వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో గూడూరు ఐబి సబ్‌డివిజన్ కార్యాలయాన్ని ఇక్కడ ఆ స్థాయిలోనే నిర్వహించాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు గుర్తు చేస్తున్నారు. సబ్‌డివిజన్ స్థాయి కార్యాలయానికి తగినట్టుగా భవనసముదాయాన్ని ఏర్పాటు చేసి అధికారులందరు ఇక్కడే అందుబాటులో ఉండే విధంగా, పూర్తిస్థాయిలో రికార్డులు ఇక్కడే నిర్వహించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## స్వంత డబ్బుతోనే ఆఫీస్‌కు అద్దె భవనం....

గూడూరులో ఐబి సబ్‌డివిజన్ కార్యాలయ నిర్వహణకు ప్రభుత్వ పరంగా ఎలాంటి నిధులు రావడం లేదని, తామే తమ స్వంత డబ్బు వెచ్చించి అద్దె భవనం ఏర్పాటు చేసుకున్నామని సబ్‌డివిజన్‌కు చెందిన ఎఇ అనిల్‌కుమార్ తెలిపారు. కార్యాలయ నిర్వహణ గురించి తమను ప్రశ్నిస్తే ఎలా అంటు ఆయన నొచ్చుకున్నారు. ఇదిలా ఉండగా కార్యాలయ నిర్వహణకు సంబంధించి డిఇ రమేష్‌ను మంగళవారా సాయంత్రం ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం చేయగా ఆయన స్పందించలేదు.



# సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం

**రైతన్న అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ఏకకాలంలో రెండు లక్షల పంట రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ**

**ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :** మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామం నందు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన శుభసందర్భంగా ఏర్పాటు చేసిన పాలాభిషేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ విచ్చేసి రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులకు పెట్టుబడి సాయంగా ఎకరానికి ఆరువేల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మంత్రివర్యులు దనసరి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ, గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసినం, అకాల వర్షాల వల్ల నష్టం వస్తే పంటకు నష్టపరిహారం అందించాం, ఇందిరా జల ప్రభ ద్వారా బోర్లు వేయించాం, సబ్సిడీలో ఎరువులు, విత్తనాలు, తైవాన్ పంపులు అందించాం,



రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చాం, అటవి హక్కుల చట్టం ద్వారా పోడు రైతులకు హక్కులు కల్పించాం, ఇలా అనుక్షణం రైతన్నకు అండగా నిలబడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల కాలంలోనే దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని, అలాగే రైతు భరోసా ద్వారా ఏడాదికి పన్నెండు వేల రూపాయలు పంటకు పెట్టుబడి సాయం అందిస్తున్నామని, అలాగే ధరణి పేరుతో గత ప్రభుత్వం భూస్వామ్య వ్యవస్థను పెంచిపోషించి రైతన్నను ఇబ్బందులకు గురి చేసింది అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ధరణి పోర్టల్ రద్దు చేసి భూ భారతి చట్టం తెచ్చి సాగు రైతులకు హక్కులు కల్పించింది అని అన్నారు. అలాగే అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు కూడా కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడింది అని, ఎకరానికి పది వేల చొప్పున పంట నష్టపరిహారం ఇస్తున్నాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ అని, గత తొమ్మిది రోజుల నుండి తొమ్మిది వేల కోట్ల రూపాయలు కోటి నలభై తొమ్మిది లక్షల ఎకరాలకు పైగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి అని, ఖరీఫ్ సీజన్ పెట్టుబడి కోసం రైతుల పెద్దన్నలా రేవంత్ రెడ్డి నిలబడినందుకు, రైతుల అభివృద్ధికి అనుక్షణం ఆలోచిస్తూ రైతులకు అండగా నిలబడుతున్న మంత్రి సీతక్క కి మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వాకిటి రామకృష్ణారెడ్డి, గ్రామ అధ్యక్షులు మూల రవీందర్ రెడ్డి, కస్టమ్స్ ఇన్చార్జి సాదం సాంబయ్య, కిసాన్ సెల్ మండల కార్యదర్శి సాదం జైపాల్, సీనియర్ నాయకులు కర్వేద రాజిరెడ్డి, హట్కర్ స్వామి, బేతి రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, నూనె స్వామి, భూక్య రాజు నాయక్, దొంతి ప్రతాప్ రెడ్డి, రాయగంటి కుమారస్వామి, యువజన నాయకులు అయిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ భూమిని కబ్జా కోరల నుండి రక్షించాలి

**శ్రీ హనుమాన్ ఆలయ భూమి పరిరక్షణ సమితి**

**ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని ఈదమ్మ గడ్డ 409/ఏ/అ మరియు 409/ఏ/ఆ సర్వే నెంబర్ లలో గల 1 ఎకరం 1 గుంట (1.01 ఎకరాలు) శ్రీ హనుమాన్ ఆలయానికి చెందినదిగా అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1966 లోనే ప్రకటించి, పహాణీ లో అప్పుటి ఆలయ అర్చకులు ముడుంబ సుదర్శన్ రావు, ముడుంబ శింగరా చారి ల పేరుపై దేవర, యినాం గా ఆలయ నిర్వాహణ, రోజువారీ కైంకర్యాల కోసం కేటాయించడం జరిగింది. కాలక్రమేణా భూమిపై అనుభవదారులు గా ఉన్న సుదర్శన్ రావు శింగరాచారి వారసులను అనుభవదారులుగా చేర్చుతూ పహాణి రికార్డులలో పొందుపరిచారు. 2008 లో (17 సం. ల క్రితం) ఇట్టి భూమినీ (దేవర యినాం, నేటి శ్రీ క్షేత్రం, అంగడి రోడ్) అనుభవదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు 500 గజాలు రోడ్ కొరకు విక్రయిస్తుండగా, శ్రీ హనుమాన్ ఆలయ అభివృద్ధి కమిటీ అడ్డుకొని ములుగు తహశీల్దార్, సబ్‌కలెక్టర్ లకు మెమోరాండాలను సమర్పించడం జరిగింది. దీనికి స్పందించిన అప్పటి ములుగు డివిజన్ సబ్ కలెక్టర్ జి. సువర్ణా పాండా దాస్ 25 నవంబర్ 2008 న పూర్తి నివేదిక ను అందజేయాలని, వెంటనే చర్యలను తీసుకోవాలని సూచిస్తూ, ములుగు తహశీల్దార్ కు నిర్దేశించడం జరిగింది, దానితో, ఆనాడు ఆలయ భూమి భూబకాసురుల నుండి కాపాడబడింది. నేటికీ ఆ భూమి దేవర యినాం గా రికార్డు లలో పొందుపరచబడి ఉంది. నేడు తాత్కాలికంగా బస్సు షెడ్ నిర్మించడమనే సాకుతో అట్టి ఆలయ భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు



జరుగుతున్న దరిమిలా ఆ గుడి భూమిని అందరం రక్షించుకోవాల్సిన అవసరం ఉంది... అధికారులే దగ్గరుండి గుడి మాన్యాన్ని అప్పనంగా బస్ షెల్టర్ నిర్మాణానికి పూనుకున్నారంటే ఆలయ భూములకు పరిరక్షణ లేదని అర్థమవుతున్నది. ములుగు జిల్లా కేంద్రంలో ఎన్నో, ఎన్నెన్నో బీడు పడిన భూములు ఉన్న కూడా, అధికారుల కన్నులు మాత్రం దీనిపై పడ్డాయి, కావున అధికారులు ఇప్పటికైనా తాత్కాలిక బస్సు షెడ్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, లేని పక్షంలో శ్రీ హనుమాన్ ఆలయ భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టవలిసి వస్తుందని శ్రీ హనుమాన్ ఆలయ భూమి పరిరక్షణ సమితి ఇంచార్జి డా. సుతారి సతీష్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఆలయ భూమి పరిరక్షణకు ప్రతీ హిందువు ఒక బిందువై కదలిరావాలని పిలుపునిచ్చారు.

# సర్కారు బడికిపోదాం,,, చదువులు బాగ చదువుదం,,!!

**బయక్కపేట ఆశ్రమహైస్కూల్ కు తరలుతున్నపిల్లలు**

**హైడ్మాష్టర్ ఐలయ్య, ఆద్వర్యం లో ఉపాద్యా యులు కృషి,,**

**తల్లిదండ్రులకు అవగాహన, బోలెడు సౌకర్యాలు మీపిల్లలను పంపించి వాళ్ల భవిష్యత్తు చూడండి**

**తాడ్వాయి ప్రభాతవార్త (జూన్ 24)**సర్కారుబడికి,,,పోదాం చదువులు బాగాచదువుదాం అనేవిదంగా బయక్కపేట ఉపాద్యాలు అవగాహన కల్పిస్తున్నారు. మండలంలోని బయ్యక్కపేట ఆశ్రమహస్కూల్ లో పిల్లలను చేర్పించుటకు ఆహర్నిశలు కృషిచేస్తున్నారు,హెడ్మాస్టర్ ఐలయ్య అద్వర్యంలో ఉపాద్యాయులంతా గ్రామ గ్రామం సందర్సించి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు నీలాలతోగు, ముసలమ్మపెంట, అజాంనగర్, సాకరేవ్ గుంపు గొత్తెకోయగూడెంలను సందర్సించారు. ఇంటింటప్రచారం చేస్తున్నారు. ఈవిద్యాసంవత్సరానికి పిలల సంఖ్యను పెంచాలని నిచ్చయించి, విశేష కృషి చేస్తున్నారు. మెరుగైన విద్యాబోదన, సరైనపౌష్టిక ఆహరం పచ్చని చెట్లు ఆహల్లాదకరమైన వాతావరణం, జిల్లాస్తాయిలో నిలిచేవిదంగా ఉత్తమపలితాలు సాదిస్తున్నారు. క్రీడల్లో రాణించుటకు మంచిశిక్షణ ఇస్తున్నకరు. అనితల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈవిదంగా చెప్పడంతొ పిల్లలు బయక్కపేటబడికి వచ్చేందుకు ఉత్సాహం చూపుతున్నారు పేరెన్స్ కూడసంతోసం వ్యక్తం చేస్తున్నకరు. గొత్తెకోయగూడెంలు నీలాలతోగు, మూసలమ్మపెంట, సాకరేవుగుడెం ఇంకా మరికొన్ని గుడాలలో ప్రతి ఇంటికి తిరిగితల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తప్పకుండా మా ఊరిపిల్లలను బయ్యక్కపేట ఆశ్రమస్కూల్ కెపంపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. హైస్కూల్ పిల్లలతో కళకల్లాడుతు ఉండాలని అదేలక్షంగా కష్టపడుతున్నారు. మండలంలోనె బయక్కపేట ఆశ్రమహైస్కూల్ ముందంజలో ఉండేవిదంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు గ్రామాల వారిగా వెల్లడమంటె ఆశా మాసికాదనె విషయం అందరికి తెలసినదే అంటున్నారు. మండలకేంద్రానికి దూరంగా విసిరి పారేసినట్లుగా ఉన్నబయక్కపేట గిరిజన ఆశ్రమహిస్కూల్ హెడ్మాస్టర్, ఉపాద్యాయులు చేసెకృషి ఎంతొగొప్పదని తెలసివాల్లంటున్నారు. జిల్లాలోనె ప్రథమంగా నిలవాలని అందరు కోరుకుంటున్నారు .



## నేరాలు-దారుణాలు

# పుట్టభద్రుల సమస్యలపై తీన్మార్ మల్లన్న తో చర్చించిన ముంజల బిక్షపతి గౌడ్

*ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :*



పట్టభద్రుల అసోసియేషన్ ములుగు జిల్లా నాయకులు ముంజాల బిక్షపతి గౌడ్హైదరాబాద్ క్యూ న్యూస్ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసి పట్టభద్రుల సమస్యల గురించి చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగం పెరిగిపోతుందని నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని మంజుల అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ముంజాల తెలిపారు. హై కోర్ట్ ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు పెడతారని ప్రభుత్వానికి హెచ్చరించిన కూడా పట్టించుకోవడంలేదని ముంజాల అన్నారు. గ్రామ పరిపాలన అస్తవ్యస్తంగా తయారైనదని అంటే సర్పంచులు లేక గ్రామీణ ప్రాంతాలలో సర్పంచులు లేక అధికారి పార్టీ నాయకుల పెత్తనం కొనసాగుతున్నదని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. అందుకే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ముంజల పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం భయపడుతున్నదని ఆయన అన్నారు. ఇప్పుడు స్థానిక ఎన్నికలు పెడితే కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. అందుకే స్థానిక ఎన్నికలు పెట్టడం లేదని ముంజల అన్నారు. త్వరలో జరిగే నియోజకవర్గం పునర్విభజనలో ములుగు జనరల్ స్థానం ముంజాల అన్నారు. త్వరలోనే ములుగు జిల్లా కేంద్రంలో జెఎసి కమిటీ ఏర్పాటు చేస్తామని ముంజల ఈ సందర్భంగా వివరించారు. అన్ని పార్టీలను కలుపుకొని త్వరలోనే జేఏసీగా ఏర్పడి ములుగు ప్రాంత సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తామని ముంజల అన్నారు.

# మల్లంపల్లి మండల కేంద్రంలోపూర్తిస్థాయి కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

**టిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్**



**ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :** మల్లంపల్లి మండలంలో పూర్తిస్థాయి మండల కార్యాలయాలు ఏర్పాటు చేయాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం ప్రజల సౌలభ్య సౌకర్యాల కోసం చిన్న జిల్లాలను మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందనీ, అందులో భాగంగా నే నూతన మండలంగా ఈ ప్రభుత్వం దాదాపు సంవత్సరం క్రితం మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ పూర్తి స్థాయి అధికారులు ఇంక ప్రజలకు అందుబాటులో లేక ఇంక ములుగు మండలానికి వెళ్లి అక్కడ వారి సమస్యలు చెప్పుకొని తిరిగి రావడం జరుగుతుందనీ అన్నారు. ఇప్పటి వరకు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయలేదు.కావున మండల ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మండల పూర్తి స్థాయి అధికారులను, అలాగే పర్మినెంట్ బిల్డింగ్ లను ఏర్పాటు చేయాలని కోరడం జరుగుతుందనీ ఆయన తెలిపారు.

# రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

-కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు

-కాటారంలో ఘనంగా రైతు భరోసా సంబరాలు..





**కాటారం, జూన్ 24, ప్రభాతవార్త** కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో ఘనంగా రైతు సంబరాలను నిర్వహించారు. కార్యక్రమానికి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్యలు హాజరయ్యారు. ఈసందర్భంగా వేడుకల్లో పాల్గొని బాణ సంచా కాల్చడంతో పాటు తీపి పంపకాలు చేసుకొని సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..రైతు భరోసా విజయోత్సవాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కాటారం మండలంలో ఘనంగా రైతు భరోసా సంబరాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం 9రోజుల్లోనే పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈమేరకు గ్రామాల్లో, మండలకేంద్రంలో రైతు పండగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని పేర్కొన్నారు. తక్కువ రోజుల్లోనే రైతు భరోసా నిధుల జమ ప్రక్రియను పూర్తి చేయడం రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటిసారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా కూడా రైతు సంక్షేమంలో ఎలాంటి రాజీ పడకుండా వానాకాలం రైతు భరోసా పథకాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. అంతేగాకుండా దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా సన్నాలకు మద్దతు ధరపై రూ.500బోనస్ ప్రకటించడం జరిగిందని, తద్వారా అదనంగా రైతులు లబ్ది పొందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. సంబరాల్లో వారితో పాటు పిఎసిఎస్ ఛైర్మన్ తోటపెల్లి ప్రశాంత్ రెడ్డి, భూ భారతి మండల కో-ఆర్డినేటర్ కొట్టె శ్రీహరి, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ అన్నివ విభాగాల నాయకులు, పాల్గొన్నారు.




## ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా రంజిత్ కుమార్

-ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షఫీక్ హైమద్



**కాటారం, జూన్ 24, ప్రభాతవార్త** కాటారం సబ్ డివిజన్ అయిన కాటారం, మల్హర్‌రావు, మహాముత్తారం, మహా దేవపూర్, పలిమెల మండలాలఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీని మంగళవారం స్థానిక బిఎల్ఎం గార్డెన్‌లో ఎన్నుకున్నట్లు వెల్ల డించారు. గౌరవ అధ్యక్షునిగా అడప రమేష్(10టీవీ), అధ్యక్షునిగా పెండ్యాల రంజిత్ కుమార్(వి6 న్యూస్), ఉపాధ్యక్షునిగా వీరమనేని సంపత్ రావు(మహా న్యూస్), ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షఫీక్ హైమద్ (టీవీ5 న్యూస్), సహాయ కార్యదర్శులుగా ములుకల రాజబాబు(సాక్షి టీవీ), కోల మహేష్(ప్రైమ్9), కోశాధికారిగా షేక్ దీన్ మహమ్మద్(రాజ్ న్యూస్), కార్యవర్గ సభ్యులుగా బత్తుల మహేష్(హెచ్ఎం టీవీ), కీర్తి శ్రవణ్(ఎన్ టీవీ), కొక్కు సాకేత్ (ఏబిఎన్ న్యూస్), బాసాని రాజబాబు(ఐ న్యూస్), కమిటీ సభ్యులుగా సయ్యద్ జమీల్(టీ న్యూస్), వేల్పుల వెంకటేష్( టీవీ9)లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈసంద ర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైనా పెండ్యాల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా బాధ్యులు పాల్గొన్నారు.

## సావిత్రమ్మ మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

*చిట్యాల రూరల్, జూన్ 24, ప్రభాతవార్త :*





చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ వార్డు సభ్యురాలు ఈరటి సావిత్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.మంగళవారం విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధానకార్యదర్శి దైద రవీందర్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాటం వెంకటేశం వేర్వేరుగా ఆపార్టీ నాయకులతో కలిసి ఆమె నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. సావిత్రమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, ఉపాధ్యక్షుడు ఏర్పుల వెంకటేష్, ఈరటి మహేష్, నాయకులు తెల్సూరి సైదులు, సాగర్ల నాగరాజు, ఈరటి అర్జున్, గుండెపురి తిరుమలేష్, ఈరటి సతీష్, గురు యాదయ్య, శ్రీశైలం, అంజయ్య, భిక్షం, బొడిగె ముత్తిలింగం, మాలేగామ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం

*చిట్యాల, జూన్ 24, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాటన్ వెంకన్న అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదిక లో రాజా ప్రభుత్వం రైతు పండుగ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అధికారి పగిడిమర్రి గిరిబాబు, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, బెల్లి సత్తయ్య, కృష్ణారెడ్డి, కన్నెబోయిన మాహాలింగం, రేముడాల మధు తదితరులు ఉన్నారు.

## నీటి కుంటలను తలపిస్తున్న దేవరకొండ మున్సిపాలిటీ రోడ్లు

*దేవరకొండ, జూన్ 24, ప్రభాతవార్త:*



వర్షాకాలం ప్రారంభంలోనే దేవరకొండ మున్సిపాలిటీలో రోడ్లపై నీరు నిలిచి నీటి కుంటలను తలపిస్తూ వాహనదారులకు, పాదాచారులకు ఇబ్బందికరంగా మారింది. స్థానిక ఐబి, కోర్టు వద్ద ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముందు రోడ్లు గుంతలుగా ఏర్పడి ఎక్కువగా నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదాచారులకు ప్రమాదకరంగా మారింది. కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి పక్కనే ఐబి ముందు నీరు నిలిచి నీటి కుంటల కనిపించడంతో ఇదే దారిన ఎంపీడీవో, వ్యవసాయ, పంచాయతీరాజ్, మహిళ మండల సమాఖ్య, పశు వైద్యశాల, భవన నిర్మాణ కార్మికుల కార్యాలయాలతో పాటు ఆధార్ సెంటర్ మొదలగు వివిధ కార్యాలయాలకు తమ పనుల నిమిత్తం ఎక్కువగా వాహనాలు, పాదాచారుల రాకపోకలు జరుగుతుంటాయి. వర్షాకాలం ప్రారంభంలోనే ఇలా ఉంటే ముందు ముందు ఎన్ని ఇబ్బందులు పడవలసి వస్తుందోనని ప్రయాణికులు, పాదాచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులకు ఈ దారి మరింత ఇబ్బందిగా నెలకొంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి రోడ్ల ను సరి చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు .

## రాములు కుటుంబాన్ని పరామర్శించిన బత్తు

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 24*

నార్కెట్ పల్లి మండలం మండలం లోని మాంద్ర గ్రామానికి చెందిన గురిజ రాములు,తల్లి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని నార్కెట్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, వారి కుటుంబాన్ని పరామర్శించారు, ఆయన వెంట, చౌడంపల్లి మాజీ ఉప సర్పంచ్ దామెర ఉదయ కుమార్, మాంద్ర మాజీ సర్పంచ్ దొండ రమేష్, మండల నాయకులు సత్యనారాయణ రెడ్డి,జలేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ఏ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## జులై 9 సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

యజమానులకు నోటీస్



**నల్గొండ టౌన్ జూన్ 24, ప్రభాత వార్త:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు మంగళవారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో పవర్లూమ్ వీవర్స్ అసోసియేషన్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు చంద్రశేఖర్ కు సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాయడానికి దూకుడు పెంచిందని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలన్నింటి రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు గా తీసుకువచ్చిందని దీని ద్వారా కార్మికులు కట్టు బానిసలుగా మారే పరిస్థితి ఏర్పడిందన్నారు. సంఘం పెట్టుకునే హక్కు, యజమానులతో భేరసారాలాడే హక్కు, పనిగంటలు, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, తదితర హక్కులన్నీ హరింపబడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులు ధరలు పెంచి సామాన్యుడు జీవించలేని స్థితికి తీసుకు వచ్చిందని అన్నారు. ప్రజలు పోరాటాల వైపు రాకుండా మతం పేరుతో ప్రజలను చీల్చి తన దోపిడిని కొనసాగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పవర్లూమ్ కార్మికులు, జూలై 9న పనిబంద్ చేసి సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పద్మనగర్ అధ్యక్షులు గంజి నాగరాజు, ఐ డి ఏ ఆర్జలవాయి అధ్యక్షుడు పెండెం బుచ్చి రాములు, కార్యదర్శులు సూరపల్లి భద్రయ్య, దేవులపల్లి గిరిబాబు, మహిళా విభాగం కార్యదర్శి మిర్యాల శ్రీవాణి, గంజి చంద్రయ్య, కర్నాటి శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకే ఇండ్లు ఇవ్వాలి

*కట్టంగూర్, జూన్ 24, ప్రభాతవార్త*

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణిలో ఏమిలేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారితో తిరిగే వారికీ మాత్రమే ఇండ్లు ఇస్తున్నారని బిజెపి జిల్లా నాయకులు గున్నాల నాగరాజు విమర్శించారు. ఈ మేరకు మంగళ వారం కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఇండ్ల పంపిణి కి సంబంధిన అధికారులు మళ్ళీ సర్వే చేసి అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా నిరుపేదల ఇండ్లకు 2 లక్షల ఆర్థిక సహాయం చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వివరించాలని వారికీ అందించాలని కోరారు ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఐతగోని శివ గౌడ్, యువమోర్చ మండల అధ్యక్షులు బత్తిని నాగరాజు, పెద్ది సతీష్,కాడింగు శ్రవణ్,బొమ్మగోని నాగరాజు,అనంతుల శంకర్, చొక్కల్లా చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి దిలీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*రాయపర్తి ప్రభాతవార్త జూన్ 24*

రాయపర్తి బస్టాండ్ ప్రాంగణంలో ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసినారు,పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఆదేశాలతో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులు, రైతు కూలీలు, పార్టీ కార్యకర్తలు,పాల్గొని పాలాభిషేకం చేసినారు. ఇట్టి కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులు అభివృద్ధి చెందుతున్నారని సకాలంలో రైతుబంధు పది రోజులలో వేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలియజేశారు, ఇందిరమ్మ ఇల్లు,మహిళలకు ఉచిత బస్సు, రాజు యువ వికాసం, రేషన్ కార్డుల మంజూరు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, చేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీదే అని గట్టిగా నొక్కి చెప్పారు. రేవంత్ రెడ్డి 2033 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగుతారు, ఎందుకంటే మళ్లీ వచ్చే ఐదు సంవత్సరాలు మా రైతు ప్రభుత్వమే, ప్రజారంజక పాలన చేస్తుందని అని తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకట్ట



రవీందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ కృష్ణమాచార్యులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వెంకన్న, ఉస్మాన్, రాయపర్తి స్థానిక, నాయకులు మహిళా నాయకురాలు వనజారాణి,కార్యకర్తలు, రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చా రమేష్, ప్రధాన కార్యదర్శి, సోడెపు శ్రీనివాస్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు చేగుండ సాయి, సోషల్ మీడియా రాయపర్తి టౌన్ ఉబ్బని నవీన్, గుగులోతు నరేందర్, మచ్చ సంతోష్, ఉబ్బరి అశోక్, అయితే సాంబయ్య, గ్యార బిక్షపతి గుగులోతు యాకూబ్, ముద్రబోయిన వెంకన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మరుగున పడిన దామెర చెరువు సుందరీకరణ

*కబ్జా కోరల్లో చెరువు ( పరకాల ప్రభాత వార్త)*

పరకాల పట్టణ నడిబొడ్డున ఉన్న దామెర చెరువు సుందరీకరణ మరుగున పడింది. దీంతో శిఖం భూమిలో నుంచి రహదారి వేశారు. రోడ్డు వేయడంతో ఆ ప్రాంతంలో ఉన్న సుమారు ఆరున్నర ఎకరాల దోభీ ఘాట్ ఔట్ అయిపోయింది. ఒకప్పుడు వెల్లంపల్లి రహదారి వరకు విస్తరించి ఉన్న దామెర చెరువు శిఖం క్రమేణా పట్టా భూముల పేరు మటుమాయమైపోయింది. దామెర చెరువుకు ఉన్న ఐదు తూముల నాలాలు రూపులేకుండా పోయి భవనాలు వెలిశాయి. ఇదంతా అధికారులు,ప్రజాప్రతినిధుల ప్రమేయంతోనే జరిగిందనేది ఆ ప్రాంత వాసులు, రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. దామెర చెరువు దిగువన ఉన్న ఆయకట్టు దారులు పత్తిలాంటి వాణిజ్య పంటతో పాటు వరి పండిస్తుంటారు. దామెర చెరువు తూమునాలాల ద్వారా సాగునీరు చేరాల్సి ఉంటుంది. అయితే నాలాలు మాయం కావడంతో సాగుభూములు బీడు భూములయినాయి. ప్రస్తుతం తుమ్మ చెట్లతో కంచెలుగా మారిపోతున్నాయి. అందులో అనేక అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతుండడం గమనార్హం. దాంతో దిగువ ప్రాంత రైతులు సేద్యం చేయలేకపోతున్నారు. ఈ క్రమంలో తమ భూములను నివాస స్థలాలుగా విక్రయించడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా దామెర చెరువును తొలుత వాటర్ స్టోరేజీ గా మార్చారు. అందులో ఎస్సారెస్పి కాలువ ద్వారా నీటిని నింపారు. ఇది భూగర్భ జలాల వృద్ధికి అని నిర్ణయించారు. మారుతున్న ప్రభుత్వాలతో దామెర చెరువును మిని ట్యాంక్ బండ్ గా మార్చాలని సుందరీకరణ పనులు చేపట్టారు. కట్టపై ఫార్మేషన్ రోడ్డు వేశారు. చెరువు మొదట్లో బతుకమ్మ పండుగ కోసం విగ్రహం ఏర్పాటు చేశారు. నీళ్ల ఉన్నప్పుడు చేపట్టిన సుందరీకరణ పనులు అసంపూర్తిగా మిగిలిపోవడం గమనార్హం. దామెర చెరువులో ఏర్పాటు చేసిన బోటింగ్ సిస్టం ఏర్పాటు కూడా చేశారు. అది కూడా మున్నాళ్ళ ముచ్చటేనని జనం విమర్శిస్తున్నారు. సుందరీకరణ పేరుతో దామెర చెరువు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితులు దాపరిస్తున్నాయని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పరకాల శివారులోని స్థలాలు గృహాలుగా వృద్ధి చెందుతున్నాయి. అటువైపు నాగారం శివారు పైడిపల్లి చెరువు సమీపం నుంచి పరకాల వైపుకు ఇండ్ల నిర్మాణాలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ క్రమంలోనే దామెర చెరువు దిగువ ఆయకట్టు ప్రాంతంలోని సేద్యపు భూములు ఆవాసాలుగా మారి కాలనీగా వెలిసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని అనుభవజ్ఞులు చెబుతున్నారు. కాగా మండలంలోనే పెద్ద గ్రామమైన నాగారం గ్రామం నుంచి పైడిపెల్లి విడిపోయి గ్రామ పంచాయితీగా ఆవిర్భవించింది. ఇదిలా ఉంటే త్వరలోనే రాజీపేట, సీతారాంపురం (మాదారం) గ్రామాలు పరకాల పురపాలకంలో విలీనమైనట్లుగానే నాగారం కూడా పరకాల పురపాలకంలో విలీనం అవుతుందేమోనని సందేహాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.




## జడ్.పి.హెచ్.ఎస్ ధర్మసాగర్ లో సత్యనారాయణ రాజు స్మారకోపన్యాసం

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 24 :*

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల ధర్మసాగర్లో దివంగత ఉపాధ్యాయులు సత్య నారాయణ రాజు స్మారకార్థం "మోటివేషనల్ టాక్ఖి ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు, ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో కీలక ఉపన్యాసం చేసిన ఆదిత్య యాదవ్ మాట్లాడుతూ , ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు వారి ఎదుగుదలకు ఎన్నో అవకాశాలు వస్తున్నాయి. వాటిని అందిపుచ్చుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలి. కృత్రిమ మేధా అనేది సాంకేతిక రంగంలో ఒక విప్లవం. ఇది ప్రయోగశాల స్థాయి దాటి మానవ నిత్య జీవిత సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతున్నది.విద్య ద్వారానే మంచి జీవనశైలి, విద్యార్థుల ప్రగతి సాధ్యం. చదువుతోపాటు ఆటలు, సాహితీ ,సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచు కున్నట్లయితే చురుకుగా ఉంటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉపయోగార్ధంగా సోషల్ అండ్ స్టూడెంట్ యాక్టివిస్ట్ ఆదిత్య యాదవ్ బృందంచే షటిల్ రాకెట్స్, కాక్స్, నెట్స్ లాంటి క్రీడా సామాగ్రిని పాఠశాలకు వితరణ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలోసత్యనారాయణ రాజు కుమారుడు రాము, లలిత్ కుటుంబ సభ్యులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఎన్ ఎస్ పి సీ 2025 పోస్టర్ ఆవిష్కరణ

*ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండ జూన్ 24*



:జూలై 1 నుంచి విద్యార్థుల కోసం పర్యావరణ క్విజ్ పోటీకి నమోదు ప్రారంభంహనుమకొండ జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (విళిశిది) 2025 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ˇవాతావరణ మార్పుల పర్యవసానాల నుండి రక్షణకు విద్యార్థులలో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. మొక్కలు నాటటం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేసే అలవాట్లను విద్యార్థులలో అలవరచాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ గ్రీన్ కోర్ తయారుచేసిన పోస్టర్ ని విడుదల చేసి, మాట్లాడుతూ జిల్లా లోని అన్ని విద్యా సంస్థలు ఈ పోటీలో పాల్గొన వలసిందిగా పిలుపునిచ్చారు."హరిత – జీవన శైలి " అనే థీమ్‌పై దేశవ్యాప్తంగా ఎన్ ఎస్ పీసీ పోటీని పర్యావరణ సంరక్షణ గతివిధి నిర్వహిస్తోంది..పోటీ ఐదు విభాగాల్లో నిర్వహించ బడుతుంది: 1వ తరగతి నుండి 5వరకు, 6వ తరగతి నుండి 8వరకు, 9వ తరగతి నుండి 12 వరకు, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు మరియు సామాన్య పౌరులు కూడా పాల్గొనవచ్చు. పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి నిసర్టిఫికెట్ లభిస్తుంది. అన్ని విద్యా సంస్థల ప్రధానులూ, ఉపాధ్యాయులూ విద్యార్థులను ప్రోత్సహించాలి.విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుంది

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

*హసన్ పర్తి, జూన్ 24, ప్రభాతవార్త.*

తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు వ్యవసాయ భరోసా కింద రైతులకు జమ చేసినందుకు కృతజ్ఞతలు గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్థానిక ఎమ్మెల్యే నాగరాజు ఫోటోలకు 66 వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఆధ్వర్యంలో పాల అభిషేకం నిర్వహించి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్ఐసి వెంకన్న జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి ఎర్రగట్టుగుట్ట మాజీ చైర్మన్ లు జన్ను రవీందర్ ఆరెల్లి వెంకటస్వామి బస్కురి శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షులు వీర సుధాకర్ డివిజన్ యూత్ అధ్యక్షులు తాళ్ల మధు ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్ కాంగ్రెస్ నాయకులు పెద్దమ్మ నరసింహ రాములు జన్ను రమేష్ జున్ను బంతి వల్లల గంగాధర్ ఎన్. టి. ఆర్. మొగిలి మేకల రవీందర్ పెద్దమ్మ సురేష్ పల్లపు అనూష కిరణ్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రగట్టుగుట్ట జంక్షన్ లో రైతుల సంబరాలు

*హసన్ పర్తి, జూన్ 24, ప్రభాతవార్త.*

తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు వ్యవసాయ భరోసా కింద రైతులకు జమ చేసినందుకు కృతజ్ఞతలు గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్థానిక ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలకు హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాల అభిషేకం నిర్వహించారు . ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతు రాజ్యాన్ని స్థాపించుటకు అడుగడుగున రైతులకు అండగా ఉంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపాడు అనంతరం పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, పెంబర్తి గ్రామ మాజీ సర్పంచ్ పూల కుమారస్వామి, మడిపల్లి విజయ్ కుమార్, తోకల లక్ష్మారెడ్డి, రాజీవ్ గాంధీ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన అధికారులు

*హసన్ పర్తి, జూన్ 24, ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామాన్ని మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు పరిశీలించారు. మండలంలో పెంబర్తి గ్రామాన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పైలట్ గ్రామంగా ఎన్నుకున్న విషయం తెలిసిందే. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఏ దశలో ఉందో పరిశీలించుటకు డిసి రవీందర్ తన సిబ్బందితో గ్రామాన్ని సందర్శించారు.నూతనంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సిద్ధార్థ నాయక్ ని ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున సన్మానించుకున్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు (ఆర్ఐలు) వార్డు అధికారులు(జూవీ) సదర్శించి ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు,బెస్మెట్ లెవల్, రూఫ్ లెవల్,స్లాబ్ లెవల్ నిర్మాణంలు చూసి లబ్దిదారులతో మాట్లాడి నిర్మాణం,బిల్లుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారుల వెంట కమిటీ సభ్యులు జోరుక పూల,తాళ్లపెళ్ళి రమారమేష్,గోపాల్,కొయ్యడ సునీల్, సౌరం సుధాకర్, పరకాల హేమలత (పంచాయతీ కార్యదర్శి),చాతల్ల సదానందం, హౌజింగ్ ఏఈ లు నరేందర్ రాజ్,సరిత,ఇందిరమ్మ లబ్దిదారులు పాల్గొన్నారు.

## పరకాలలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక

### ఎంపీడీఓ ను అభినందించిన ప్రిసైడింగ్ అధికారి ఏపీడి శ్రీనివాసరావు

*పరకాల జూన్ 24( ప్రభాత వార్త)*

పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రిసైడింగ్ అధికారి ఏ.పీ.డి శ్రీనివాసరావు జిల్లా విజిలెన్స్ అధికారి నరసింహారెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ విజయభాస్కర్ .ఎంపీఓ విమల. ఏపిఓ ఇందిర. సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి స్వామి పాల్గొన్నారు. అనంతరం 10 గ్రామాలలో పది రోజులుగా ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం తనిఖీలు నిర్వహించి నివేదిక తయారు చేసి అధికారుల ముందు చదివి వినిపించారు. 10 గ్రామాలలో ఎలాంటి అవకతవకలు జరగకపోవడంతో జిల్లా అధికారులు ఎంపీడీవో ను ఏపీఓను, ఉపాధి హామీ సిబ్బందిని అభినందించారు. అనంతరం ఏపీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో ఎలాంటి అవకతవకలు జరిగిన పూర్తి బాధ్యత పంచాయతీ కార్యదర్శులు వహించవలసి ఉంటుందని ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా జాగ్రత్తగా పనులు చేపించాలని ఎలాంటి అవకతవకులకు పాల్పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలోపంచాయతీరాజ్ ఏఈ శ్రీలత ,ఈసీ రజినీకాంత్, సోషల్ ఆడిట్ డిఆర్పిలు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# పనితనాన్ని మెరుగుపరిచేందుకే డ్యూటీ మీట్

డాక్టర్ శబరీష్.పి ఐపీఎస్,జిల్లా ఎస్పీ.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** రాష్ట్రంలో రెండవసారి నిర్వహిస్తున్న పోలీసు డ్యూటీ మీట్ లో భాగంగా జిల్లా స్థాయి డ్యూటీ మీట్ ను ములుగు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి, ఐపీఎస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పోలీసు అధికారులు పోలీసు సిబ్బంది పనితనాన్ని మెరుగుపరిచేందుకు, పెంపొందించేందుకు ఈ డ్యూటీ మీట్ దోహదపడుతుందని తెలిపారు. ఇలాంటి డ్యూటీ మీట్ లను సద్వినియోగం చేసుకొని రాష్ట్రస్థాయి జాతీయస్థాయి డ్యూటీ మీట్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులను కైవసం చేసుకునే విధంగా కష్టపడి తమ ప్రతిభను కనబరచాలని సూచించారు. ఈ డ్యూటీ మీట్ ల నందు ముఖ్యంగా నేర పరిశోధన, నేర స్థల పరిశోధన, విఐపి మూమెంట్, యాంటి సబటేజ్ చెక్, డాగ్ స్క్వాడ్ యొక్క పనితనం, ఫింగర్ ప్రింట్స్ పై పరిశోధన, ఫింగర్ ప్రింట్స్ తీయు విధానం, బాంబు డిస్పోజల్ టీం యొక్క విధులు, కంప్యూటర్ పరిజ్ఞానం, నేర స్థలం నందు ఫోటోగ్రఫీ, అవాంఛనీయ సంఘటనలు సంభవించినప్పుడు వీడియోగ్రఫీ చేయు విధానం, వీడియోగ్రఫీ ద్వారా నేరస్తులను కనుగొనే విధానం, లాంటి అంశాలలో రాత పరీక్ష మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని జోనస్ పైకి ఎంపిక చేసి, వారు రాష్ట్రస్థాయి,జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షలలో కొన్ని అంశాలు ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి వారికి, మరి కొన్ని అంశాలు ఏఎస్ఐ, కానిస్టేబుల్ స్థాయి




వారికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి డ్యూటీ మీట్ లలో పాల్గొన్నప్పుడు తమకు ఉన్న నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని, ప్రస్తుత సమాజంలో నేరగాళ్లు ఉపయోగిస్తున్న నూతన పద్ధతులను తెలుసుకోవచ్చని, నూతన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవచ్చని, ట్రైనింగ్ నందు వాస్తవానికి ఉన్న భేదాలను గమనించవచ్చని తెలిపారు. నేరం జరుగు పద్ధతులను పరిశోధించే విధానాలను వివరంగా అర్థం చేసుకొని తమ విధులకు ఉపయోగకరంగా మార్చుకోవాలని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్న ఉన్నతాధికారులు, అనుభవం ఉన్న అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్ బి డిఎస్పీ, ములుగు డిఎస్పి రవీందర్, ఇన్స్పెక్టర్లు సురేష్ కుమార్, రవీందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు స్వామి, సంతోష్ కుమార్, తిరుపతి, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, ఫింగర్ ప్రింట్, డిసిఆర్బి, బిడి టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం వెంటనే బీసీ కుల జన గణన చేపట్టాలి

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటి పాముల వెంకట్రాములు

**ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :** బీసీ ఉద్యమాలకు తలోగ్గిన మోడీ ప్రభుత్వం కాలయాపనకు పోకుండా తక్షణమే జనగణనతో పాటు బీసీ కుల జనగణన చేపట్టాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్ రాములు డిమాండ్ చేశారు. ములుగులో రిటైర్డ్ టీచర్స్ ఎంప్లాయిస్ బిల్డింగ్ లో ముత్యాల రాజు అధ్యక్షతన జరిగిన ములుగు జిల్లా బీసీ హక్కుల సాధన సమితి మహాసభలో ములుగు జిల్లా ఇంఛార్జి,రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామితో కలిసి పాల్గొన్న మహాసభలో వెంకట్ రాములు మాట్లాడుతూ ఈ దేశంలో 1931లో బ్రిటిష్ వారు చేసిన కుల జనగణ తప్ప స్వాతంత్ర్య అనంతరం ఏ ప్రభుత్వం కూడా బీసీల కుల జనగణన చేపట్టలేదన్నారు. ఈ దేశంలో ఉత్పత్తి కులాలైన బీసీలు ఈ దేశాన్ని అన్ని రంగాలలో తమ భుజస్కందాలపై మోస్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో బీసీలు నాలుగవ శ్రేణి ప్రజలుగా ఆధిపత్యం పార్టీలు గుర్తిస్తున్నా యన్నారు. దేశంలోని పశువులు పక్షులు, జంతువులను లెక్కలు తీస్తున్న ప్రభుత్వాలు బీసీలకు జనగణన ఎందుకు చేపట్టడం లేదన్నారు. నూటికి 60 శాతం గా ఉన్న బీసీలు



కడుతున్న పన్నుల మీద ఈ దేశం నడుస్తున్నదన్నారు. కానీ విద్యలో ఉద్యోగ అవకాశాలు కేవలం 27శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడం దారుణమన్నారు. కుమారస్వామి మాట్లాడుతూ అగ్రవర్ణాల పేదల పేరుతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకువచ్చి వారికి 10శాతం రిజర్వేషన్ ఇవ్వడం తో మోడీ ప్రభుత్వం కేవలం అగ్రవర్ణాల పక్షపాతి అని తేలిపోయింది అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదన్నారు కానీ ఎవరు ఎంత శాతం ఉన్నారో లెక్కలు తీసి ఎవరి వాటా వారికి చట్టబద్ధంగా ఇవ్వాలన్నారు. బీసీల ఓట్లతో అధికారం ఎవరికి రావడానికి నేను కూడా బీసీనే అంటూ మోడీ బీసీలను మభ్యపెడితే బీసీల కులగనన చేయడానికి మొదట నిరాకరించిన తర్వాత దిగిరాక తప్పలేదు అన్నారు కానీ ఇది. బీసీ కుల జన గణను 28 దాకా సాగదీసి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో లబ్ది పొందడానికి మోడీ ప్రభుత్వం ,బిజెపి పార్టీ కుట్ర చేస్తుందన్నారు. బడ్జెట్లో బీసీలకు మంత్రిత్వ శాఖను కూడా మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం అగ్రవర్ణపు ఆధిపత్య ధోరణి తెలియ చేస్తుందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బీసీ బిల్లును తక్షణమే ఆమోదించాలని, వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించా లన్నారు. గ్రామ పంచా యతీలకు ఇవ్వవలసిన పెండింగ్ నిధులను, వెంటనే మంజూరు చేయాలన్నారు. కామరెడ్డి బీసీ డిక్లరేషన్ సమగ్రంగా అమలు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన బీసీ హక్కుల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి ఈ మహాసభలో ఎన్నికైన కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ మహాసభలో ములుగు జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజు, ప్రధానకార్యదర్శి బండి నర్సయ్య, ఉపాధ్యక్షులు ఒడి సారయ్య,సహాయ కార్యదర్శి జక్కుల ఐలయ్య, కోశాధికారిగా కొక్కుల రాజేందర్ లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జంపాల రవిందర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎండి అమ్జద్ పాషా జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# గట్టమ్మ వద్ద కొరవడిన పరిశుభ్రత

కంపు కొడుతున్న పరిసరాలు ఇబ్బందుల్లో భక్త జనం

కొరవడిన పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ

సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం

**ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని గట్టమ్మ దేవాలయం వద్ద పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో దుర్వాసన వస్తుంది. గట్టమ్మ తల్లి దర్శనం కోసం వచ్చే వందలాది మంది భక్తులు దుర్వాసన కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవాలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. సాక్షాత్తు గట్టమ్మ దేవాలయం వద్దనే ఇలాంటి పరిస్థితి ఉంటే సదరు కార్యదర్శి పరిధిలోని గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అని పలువురు పేర్కొంటున్నారు. దేవాలయం వద్ద నిత్యం భక్తుల రాకతో సందడిగా ఉంటుంది. గట్టమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు ప్రధానంగా బుధవారం, శుక్రవారం, ఆదివారం రోజుల్లో అధిక సంఖ్యలో వచ్చి ఇక్కడ కోడి, మేక లేదా గొర్రెతో మొక్కు చెల్లించుకుని వంటలు చేసుకుని భోజనాలు చేసి వెళ్తారు. అయితే దేవాలయం చుట్టూ పరిసరాలలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ ప్లేట్లు కవర్లు చెత్త చెదారం ఉండడం కనిపిస్తుంది. అలాగే మేకలు గొర్రెలు కోళ్లను కోసిన వ్యర్థాలను, తిని పడేసిన ఆహార పదార్థాలను తొలగించకపోవడంతో తీవ్ర దుర్గంధం వస్తుంది. ఈ వ్యర్థాలను కనీసం తొలగించాల్సిన సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని పలువురు కోరుతున్నారు.



# ములుగు వార్త

## ప్రత్యేక బస్సు టూర్ ప్యాకేజీని వినియోగించుకోవాలి

.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా ప్రజలు ప్రత్యేక బస్సు టూర్ ప్యాకేజీని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్అన్నారు. మంగళవారం తన ఛాంబర్ లో ప్రత్యేక టూర్ ప్యాకేజీ పోస్టర్, ప్రచార కరపత్రాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రూట్ 1లో రామప్ప భోగతా జలపాతం మల్లూరు ఎక్స్ప్రెస్ బస్సు ద్వారా సందర్శనకు ఒక్కొక్కరికి 530/. ఒక్కరోజుకు అదేవిధంగా, రూట్ 2 ద్వారా పంచారామాలు ప్రసిద్ధ 5 శివ క్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట సందర్శనకు ఒక్కొక్కరికి 2300/ రెండు రోజులు, భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, హనుమకొండ బస్సు స్టాండ్ నుండి ఈ నెల 27 న పంచారామాలు యాత్ర బస్సు బయలుదేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్2 డిపో మేనేజర్ జ్యోత్స్న, కలెక్టరేట్ పరిపాలనా అధికారి రాజ్ కుమార్, జిల్లా అధికార, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతీ గుర్తింపు కోసం పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ఎస్ఎస్ జి సర్వేకు సంబంధించిన ఉత్తమ గ్రామపంచాయతీలుగా గుర్తింపు పొందడానికి గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడమే కాకుండా 100 శాతం మరుగుదొడ్లను ప్రజలు వినియోగించుకునేలా గ్రామపంచాయతీ సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ సంపత్ రావుతో కలిసి స్వచ్ సర్వేక్షన్ 2025 వాల్ పోస్టర్లనుఆవిష్కరించి, గ్రామ పంచాయతీ సెక్రటరీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ జి 2025 గాను వెయ్యి మార్కులకు 540 మార్కులు సాధించడానికి ఎంపీడీవోలు, ఎంఈఓ లు, గ్రామ కార్యదర్శులు ప్రతి గ్రామంలో వంద శాతం మరుగుదొడ్లు ఉండేటట్లు చూసుకోవాలని, ప్రతి గ్రామాన్ని, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రజలు సంచరించే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలను చైతన్యం చేయడానికి గోడలపై వాల్ పెయింట్ వేయించాలని ఆదేశించారు. ఎస్ఎస్ జి 2025 సర్వే పురస్కరించుకొని జిల్లాలకు ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి గ్రామాన్ని మంచి పరిశుభ్రతను పాటించే విధంగా కృషి చేస్తూ అవార్డు పొందేలా చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవరాజు, డిప్యూటీ సిఈఓ రాజు, ఎంపిడిఓ లు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.....

సరదా కోసం మొదలైన అలవాటు మత్తులోకి నెడుతోంది

కొండమల్లేపల్లి ఇంచార్జ్ సిఐ రాజు, ఎస్సై డి. నరసింహులు

పెద్ద అడిశర్లపల్లి, 24జూన్, (ప్రభాతవార్త):యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని కొండమల్లేపల్లి ఇన్చార్జి సీఐ రాజు, గుడిపల్లి ఎస్సై డి. నరసింహులు అన్నారు, మంగళవారం నాడు మాదకద్రవ్యాల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు యువత మత్తు పదార్థాలకు బానిసలై బతుకులను బుగ్గిపాలు చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండి చదువులపై దృష్టిసారించి లక్ష్యాలను నెరవేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. శీనయ్య, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల బారినపడి మీ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకండి

మాదకద్రవ్యాలు సేవించిన విక్రయించిన కఠిన చర్యలు

ఏఎస్పీ శివం ఉపాధ్యాయ



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** మాదకద్రవ్యాల బారిన పడి మీ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు స్థానిక ఏఎస్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ డా శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రపంచ మాదకద్రవ్య వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా జూన్ 20 నుండి 26వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం పోలీసులు కృషి చేస్తున్నారని సందర్భంగా ఆయన తెలిపారు మాదకద్రవ్యాల వాడకం వలన అనేక అనర్థాలు జరుగుతాయని విలువైన జీవితం ఆరోగ్యం కోల్పోతారని, ఆర్థిక పరిస్థితులపై ప్రభావం ఉంటుందని అన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వలన సెంట్రల్ నెర్వస్ సిస్టం పై ప్రభావం ఏర్పడి శరీరం నియంత్రణ తప్పి మత్తులో ఏం చేస్తున్నారో కూడా వారికి తెలియకుండా పోతుందన్నారు మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములై నియంత్రణకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో అక్రమంగా గంజాయి సరఫరా చేసిన, విక్రయించిన, సేవించిన కఠిన చర్యలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం మాదకద్రవ్య వ్యతిరేక నిర్మూలన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ ఎస్సై రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మోసపూరిత వాగ్దానలతో పబ్బం గడుపుతు సంబరాలా,,,?

*తాడ్వాయి ప్రభాతవార్త ( జూన్ 24)*



కాంగ్రెస్ పార్టీ రైతు సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు అని మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు తాడ్వాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూనాడు కెసిఆర్ నాట్లకు నాట్లకు రైతుబంధు ఇస్తే..నేడు రేవంత్ రెడ్డి ఓట్లకు ఓట్లకు రైతు భరోసా ఇస్తుండు..ఎన్నికలప్పుడే రైతులు, గుర్తొస్తారా.. అని ఆయన ప్రశ్నించారు.రైతుల పేరిట సంబరాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి 18 నెలలు రైతులకు ఏం చేశారో చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.నాలుగు విడుదల రైతు భరోసా ఏగోట్టినందుకు రైతు సంబరాలా. చేసుకోవడం సిగ్గుచేటు అని అన్నారు.మేనిఫెస్టోలో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి చివరికి సన్నవడ్లకు ఇచ్చి చేతులు దులుపుకోవడం తోపాటు సన్నా వడ్లకు కూడా బోనస్ మూడు దపాలు ఎగోట్టినందుకు సంబరాలు చేసుకోవడం రైతులను మోసం చేయడం కదా అని ప్రశ్నించారు.రైతు భరోసా పేరు మీద ఎకరానికి రూ.15000 ఇస్తానని మేనిఫెస్టోలో చెప్పి మాట మార్చి మళ్లీ రూ.12000 ఇస్తానని చెప్పి చివరికి అవి కూడా రైతులకు పూర్తిస్థాయిలో ఇవ్వనందుకు సంబరలా చేసుకోవడం రైతులు సిగ్గ పడుతున్నారని అన్నారు.రైతు కూలీలకు ఇస్తానన్న రూ.12 వేల ఏగోట్టినందుకు సంబరాలా. రైతు కూలీలను మోసం చేసినట్లు కాదని ప్రశ్నించారు.పంటలకు సాగునీరు ఇవ్వనందుకు సంబరాలా,వడగండ్ల వాన పడితే రైతులను పట్టించుకోనందుకు సంబరాలా,రైతు బీమా ప్రీమియం కట్టకుండా బీమా ఎగ్గొట్టినందుకు సంబరాలా.ఖమ్మంలో, రంగారెడ్డిలో, గద్వాల జిల్లాల రైతులకు బేడీలు వేసినందుకు సంబరాలా,గతంలో కేసీఆర్ చెట్లకు గుట్లకు ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు ఇచ్చిండు అని చెప్పి బధనం చేసి నేడు మీరిస్తున్నది ఏంటి? మిమ్మల్ని ఏమనాలి.నిజమైన రైతు బంధు కేసీఆర్ మాత్రమే.నాడు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు అంతర్జాతీయ గుర్తింపు పొందింది.రైతు బంధును అనేక ప్రపంచ సంస్థలు ప్రశంసించాయి.కెసిఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధును దేశములో అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నయి, చివరికి దేశమే ఆదర్శంగా తీసుకొని ప్రధానమంత్రి కిసాన్ పేరు మీద దేశవ్యాప్తంగా ఇస్తున్న సందర్భం.ఇతర రాష్ట్రాలు రైతుబంధును వివిధ పేర్లతో వారి రాష్ట్రాల్లో ఇస్తున్న నిజం కదా...రైతులను అన్ని రకాల మోసం చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాజ చంద్రం, మాజీ మండల అధ్యక్షుడు నుశెట్టి రమేష్, మండల మహిళా అధ్యక్షురాలు సోమ నాగమ్మ, తుమ్మల రాజేందర్, కొర్నిబెల్లి శేషగిరి, కొత్తూరు రోహిత్, గడదాసు దేవయ్య, బాబు, దుర్గం నవీన్, దుర్గం రవి, రామసహాయం దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబరాలు..

మండల వ్యవసాయ అధికారి నవీన్



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త:** రైతు భరోసా సంబరాలు మండల వ్యవసాయ అధికారి నవీన్ ఆధ్వర్యంలో మరికాల,ఆలుబాక రైతు వేదికలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడారు.రైతు భరోసా 9,000 కోట్లు రూపాయలు 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో అన్ని రైతు వేదికల్లో రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖిగా మాట్లాడే సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు... వెంకటాపురం(నూగూరు) మండలంలో ఇప్పటి వరకు 7696 మంది రైతుల ఖాతాలలో 9,26,32,518 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు.ఖరీఫ్ కాలం లో రైతులకు భరోసా ఇచ్చి రైతుల కుటుంబాలలో ఆదాన్ని నింపారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుసేన్ అన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జాడి ప్రియాంక,శ్యామ్, శ్రీకన్య, పలువురు రైతులు, మండల నాయకులు బాలసాని వేణు, జిమిడి లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా తో రైతుల సంబరాలు-

రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీ రాభిషేకం



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త**న రైతు భరోసా నిధుల విడుదలతో రైతుల్లో సందడి నెలకొంది.ప్రతి గ్రామంల్లో రైతు సంబరాలు మారుమ్రోగుతున్నాయి.ఎక్కడ చూసిన రైతు భరోసా గురించి రైతులు చర్చించుకుంటున్నారు.రైతు సంక్షేమానికి చిహ్నంగా మారిన"రైతు భరోసా" పథకంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆనందాంబరాలు నెలకొన్నాయి. వెంకటాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీ రాభిషేకం చేసారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించి కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలిసింది అన్నారు.అంబేద్కర్ కూడలి వద్ద బాణాసంచా పేలుస్తూ"జై కాంగ్రెస్ – జై కాంగ్రెస్" నినాదాలతో మండల కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుసేన్,పి.ఏ సి ఎస్ చైర్మెన్ చిడెం మోహన్ రావు,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జల్లిగంపల చక్రకథార్ నాయుడు, ములుగు జిల్లా కిసాన్ సెల్ సీనియర్ సభ్యులు ప్రముఖ రైతు పల్నాటి ప్రకాశరావు,నాయకులు మన్యం సునిల్, చిడెం సాంబశివరావు, బాల సాని వేణుగోపాల్, అధికార ప్రతినిధి శ్రీరాముల రమేష్, సుంకర రంగయ్య నాయుడు, మాజీ ఎంపిటిసిలు రవి, సీతాదేవి, గుండమళ్ళ కిరణ్, కె. శ్రీను, దర్రా రవి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# మంగపేట మండలం లో అంబరాన్నంటిన రైతు భరోసా సంబరాలు.

*మంగపేట జూన్ 24, ప్రభాత వార్త.*



తెలంగాణ వ్యాప్తంగా రైతన్న ను రాజును చేయడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయమని అన్నారు కాంగ్రెస్ నాయకులు. మంగళవారం మంగపేట మండవల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు, ఈరోజు మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా పథకం నుండి ఖరీఫ్ సాగు కు పెట్టుబడి సాయం క్రింద నేరుగా రైతుల అకౌంట్ కు డబ్బులు జమ అయినా సందర్భంగా నిర్వహిస్తున్న సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి హాజరై మాట్లాడారు .తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంతన్నకి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు , రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి ధనసరి అనసూయ సీతక్క కి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్ర పఠలకు పాలాభిషేకం చేశారు.అదేవిధంగా సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కోటి ముప్పై తొమ్మిది ఎకరాలకు సకాలంలో ఖరీఫ్ పంట కు పెట్టుబడి సాయం క్రింద ప్రతి ఎకరాకు 6 వేల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశారు రైతు భరోసా నిధులు అందించినందుకు గాను మండలం లోని రైతన్న లతో పాటుగారైతు భరోసా సంబరాలను మండల కేంద్రం లో టపాకులు కాల్చి ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నలా పార్టీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు క్వింటా కు 500 రూపాయలు బోనస్, ఉచిత కరెంట్, ఇలా అన్నదాత లకు కావాల్సిన పథకాలను అమలు చేస్తున్నా ప్రజా ప్రభుత్వనికి కృతజ్ఞతలు అని రైతన్నలు తెలియజేశారుఈ కార్యక్రమంలోమంగపేట మండలం లోని రాష్ట్ర , జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ కమిటీ అధ్యక్షుల తో పాటుగా పార్టీ అనుబంధ సంఘాల నాయకులు రైతులు పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావు విగ్రహం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత స్థాయిలో పర్యటన ములుగులో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన ప్రముఖ సామాజిక వేత్తలు, కంటస్టేడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు

**ములుగు, జూన్24, ప్రభాతవార్త :** భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న దివంగత పీవీ నరసింహారావు విగ్రహం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ప్రముఖ సామాజిక వేత్త, కంటెస్టెంట్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పివి నరసింహారావుకు గత ఏడాది మార్చి నెలలో భారత అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు పొందిన విషయం అందరికి తెలిసిందేనని, పీవీ నరసింహారావు ప్రపంచ మేధావులు దేశానికి ప్రధాన మంత్రిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా అత్యుత్తమ సేవలు అందించిన అపర చాణిక్యులు అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మేధావులు కాబట్టి తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గం కీలక నిర్ణయం తీసుకొని పీవీ విగ్రహం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేశారు.



# పని చేయని పంచాయతి ట్రాక్టర్

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*

ప్రతి నిత్యం గ్రామపంచాయతి పరిధిలో తడి పొడి చెత్త సేకరించి డంప్‌యార్డుకు తరలించాల్సిన ట్రాక్టర్ పని చేయకుండా మొరాయించడంతో నాలుగు మాసాలుగా అది మూలకు పడి ఉన్న పరిస్థితి మండలంలోని దామరవంచ గ్రామంలో నెలకొని ఉంది. గత ప్రభుత్వ హయాంలో పారిశుద్య నిర్వహణలో భాగంగా ప్రతి పంచాయతికి ఒక ట్రాక్టర్ ఇంజన్, ట్రాలీతో పాటు ఒక వాటర్ ట్యాంకర్ కూడా ఏర్పాటు చేసారు. ఏడాదిన్నర క్రితం వరకు వీటి నిర్వహణ తీరు బాగానే ఉన్నప్పటికీ ఆ తర్వాత పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. పంచాయతిలకు ఎన్నికలు సకాలంలో జరగక, పాలక వర్గాలు లేక, నిధులు జమ కాక వీటి నిర్వహణ భారం పంచాయతి కార్యాదర్శులపై పడింది. దీంతో ట్రాక్టర్ల నిర్వహణ కొంత ఇబ్బందికరంగా మారగా కొన్ని చోట్ల ఏదోవిధంగా ఇబ్బందులు పడి నెట్టుకొస్తున్నప్పటికీ కొన్ని చోట్ల అధిక వ్యయం భరించలేని పరిస్థితిలో ట్రాక్టర్ల సేవలు నిలిచిపోయాయి. దామరవంచ పంచాయతి ట్రాక్టర్ పరిస్థితి కూడా ఆ కోవలోకే చెందినట్లు తెలుస్తున్నది. ట్రాక్టర్ ఇంజన్‌లో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా అది మూలకు పడిపోవడంతో గ్రామంలో చెత్త సేకరణ నిలిచిపోయింది. దీంతో గ్రామపంచాయతి ట్రాక్టర్ నిర్వహణ గురించి పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతి పనుల కన్నా ఎక్కువగా కొంతమంది తమ స్వంత పనులకు ట్రాక్టర్‌ను ఉపయోగించడం వల్ల ఈ



పరిస్థితి వచ్చిందని ఆరోపిస్తున్నారు. కాగా ఇంజన్‌ను మరమ్మతు చేయించడానికి రూ.లక్ష వరకు ఖర్చవుతుందంటున్నారని, ప్రస్తుతం ఆ మేరకు నిధులు అందుబాటులో లేని కారణంగా మరమ్మతులు చేయించలేకపోతున్నామని పంచాయతి కార్యదర్శి రజొద్దీన్ 'ప్రభాతవార్త' కు తెలిపారు. వీధుల్లో శుభ్రం చేసిన చెత్తను ఊడ్చి అక్కడే కుప్పలుగా చేసి నిప్పంటిస్తున్నామని, నిధులు రాగానే ట్రాక్టర్ ఇంజన్‌కు మరమ్మతులు చేయించి ఇంటింటికి చెత్త సేకరణ పునరుద్ధరిస్తామని తెలిపారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి:కలెక్టర్

*మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:*

వర్షాకాలం ప్రారంభమైనందున ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు ప్రణాళికల ప్రకారం తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ వైద్యులు, వైద్యసిబ్బందిని ఆదేశించారు. పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆసుపత్రిలోని మెడికల్ ఫీవర్, క్యాజువాలిటి, ఐసియు, మెడికల:కేర్, పిరియాడిటిక్, జనరల్ సర్జికల్‌వార్డు, మెడికల్ స్టోర్, డయాలసిస్, తదితర వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న పేషెంట్ ద్రవిడ్, ఆలన సెంటర్‌లో



క్యాన్సర్ రోగులను, చికిత్స కోసం వచ్చే రోగులు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను, హోమ్‌కేర్,లతో మాట్లాడి అందుతున్న వైద్యసేవల గూర్చి మాట్లాడి ఆరాతీసి వివరాలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కావాల్సిన అన్నిరకాల మందులను అందుబాటులో సిద్ధంగా ఉంచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిత్యం రెండుపూటలు శానిటేషన్ నిర్వహించాలన్నారు. రోగులకు నిత్యం అందు బాటులో ఉంటు వైద్యసేవలు అందించాలని, వైద్యసిబ్బంది షిఫ్టుల వారిగా రోగులకు అందుబాటులో ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ కాలేజి స్థితిగతులు తెలుసుకున్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లు సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండింట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ అధికారి డాక్టర్ జగదీష్, ఆయన వెంట ఉన్నారు.

# అకారణంగా తొలగించిన తాత్కాలిక ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

*మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:*

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, కళాశాలలో తాత్కాలికంగా విధులను నిర్వహిస్తున్న 2500లకు పైగా ఉద్యోగులను అకారణంగా, అనాలోచితంగా విధుల నుండి తొలగించడం సబబుకాదని, ప్రభుత్వం వెంటనే యదావిధిగా విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర పార్ట్‌టైం ఉద్యోగుల సంఘం బాధ్యులు ఈశ్వరయ్య, ప్రసాద్, ఉప్పలయ్య,లు సంయుక్తంగా ఎస్సి, ఎస్టి మైనార్టి సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతిపత్రం అందించి విధులను నిర్వర్తిస్తున్న తాత్కాలిక పురుష ఉద్యోగులను అకారణంగా తొలగించినారని, వారిని యదావిధిగా విధుల్లోకి



తీసుకొనుటకు ఆదేశించాలని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గత15 సంవత్సరాలుగా చాలిచాలనీ జీతాలతో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాత్రిపగలు అన్ని విధులను సెలవు దినాల్లో సైతం సక్రమంగా నిర్వహిస్తున్నామని, ఈయేడాది నుండి బాలికల పాఠశాలలో పురుష ఉద్యోగులు పనిచేయరాదని జీఓనం. 1274ను తీసుకరావడం జరిగిందని, అనాలోచిత నిర్ణయాలతో అకారణంగా విధుల నుండి తొలగించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ గురుకులాలో కూడ ఇటువంటి నిబంధనలు లేవని, సాంఘీక సంక్షేమ గురుకుల సొసైటీలో మాత్రమే నిబంధనలు తీసుకవచ్చి మాజీవితాలను రోడ్డుపాలు చేశారని, తక్కువ జీతాలైనా అంకిత భావంతో పనిచేస్తు పేదవిద్యార్థులను ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తు వచ్చామని తెలిపారు. మాసమస్యను రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి చర్చించి వెంటనే విధుల్లోకి తీసుకునేలా కృషి చేసి మాకు న్యాయం జరిగేలా మీవంతు కృషి చేయాలని వినతిలో వేడుకుంటు ఈసందర్భంగా మంత్రికి వివరించి వేడుకున్నారు.

# మా భూములకు పట్టాలివ్వాలి

*కేసముద్రం, జూన్ 24, ప్రభాతవార్త*

తాము సాగు చేసుకుంటున్న వ్యవసాయభూములకు పట్టాలిచ్చి సంవత్సరాల తరబడిగా తాము ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపాలని మండలంలోని నారాయణపురం గ్రామ రైతులు డిమాండ్ చేసారు. తాము కూడా రైతుభరోసా సంబురాలు జరుపుకునేలా చేయాలన్నారు. ఈమేరకు కేసముద్రంలోని రైతు వేదిక భవనం వద్ద ఆ గ్రామ రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యుడు దారావత్ రవి మాట్లాడుతూ తాము 60 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న 1827 ఎకరాల భూములను గత ప్రభుత్వ హయాంలో అటవీ భూములుగా పేర్కొంటూ రెవెన్యూ రికార్డులలో నమోదు చేసారన్నారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం ఎంజాయ్‌మెంట్ సర్వే చేసి 600 ఎకరాలకు పట్టాలు ఇచ్చారని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం 94 జిఓ జారీ చేసి అడవి అనే పదాన్ని రికార్డులలో తొలిగించారని, గ్రామంలో ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించి ఆరు మాసాలు కావస్తున్నా పాసుబుక్కుల జారీ విశయంలో అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పాస్‌పుస్తకాలు లేకపోవడం వల్ల 700 మంది రైతులు పంట రుణాలమాఫీ, రైతు భరోసాకు దూరమవుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అందరు రైతు భరోసా సంబురాలు జరుపుకుంటుంటే తమ గ్రామ రైతులు మాత్రం ఆవేదన పాలు కావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా తమ భూములకు



పట్టా పాసుపుస్తకాలు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దారావత్ రవికుమార్, భాస్కర్, లక్పతి, రమేష్, బాషా, శ్రీను, జాను, నవీన్, శేఖర్, వెంకన్న, బాలచందర్, రమేష్, భీమా, మంగమ్మ, పలువురు రైతులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణి

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎస్సీ కాలనీ వాసి, పంచాయతి పారిశుద్య కార్మికుడు కొమ్ముల వెంకన్న కుటుంబ సభ్యులను విశ్రాంత ఉద్యోగి నాయిని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించారు. దశదిన ఖర్మల నిమిత్తం బియ్యం సాయంగా అందించారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*



రైతు భరోసా విడుదల చేసి రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపిన సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ మంగళవారం గూడూరులో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్‌కు కూడా కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి కూడా పాలభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, మండల యూత్ ప్రసిడెంట్ మధు, బుడిగె సతీష్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ సంఘ అధ్యక్షుడిగా వెంకటేష్

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*



దళిత జర్నలిస్టుల సంఘం మండలశాఖ అధ్యక్షుడిగా గూడూరుకు చెందిన దినపత్రిక విలేకరి ఎల్లెంకి వెంకటేష్ నియామకమయ్యారు. మహబూబాబాద్‌లో దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో గూడూరు మండలశాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు వెంకటేష్ తెలిపారు. తనతో పాటు మరో ముగ్గురికి ఈ కమిటీలో అవకాశం కల్పించినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా భాధ్యులకు వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## అమెరికా సామ్రాజ్యవాద దాడులపై నిరసన

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*

ఇరాన్‌పై అమెరికా దాడులను ఖండిస్తూ ఎంసిపిఐయు ఆధ్వర్యంలో గూడూరులో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు పట్టణంలోని ప్రధాన రహదారిపై నినదిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ఇంచార్జి గోనె కుమారస్వామి మాట్లాడుతూ ఇరాన్‌పై దాడులు చేస్తున్న అమెరికా ఆ దేశ ప్రజలను చంపడం దుర్మార్గ చర్య అన్నారు. ఈ మధ్య కాలంలో పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను కూడా తమ పార్టీ ఖండిస్తున్నదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా శాంతిని నెలకొల్పాలని తమ పార్టీ కోరకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు కంచ వెంకన్న, నూకల ఉపేందర్, ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య, రామ్మోహనచారి, బందెల వీరస్వామి పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో రైతు భరోసా సంబురాలు

*కేసముద్రం, జూన్ 24, ప్రభాతవార్త*

మండలంలోని కేసముద్రం, ఉప్పరపెల్లి, పెనుగొండ రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖిని రైతులు వీక్షించారు. ఎఓ వెంకన్న మాట్లాడుతూ మండలంలోని 15991 మంది రైతులకు 14947 మంది రైతులకు రైతుభరోసా కింద రూ.15.35 కోట్లు వారి వారి ఖాతాల్లో జమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ వివేక్, పిఎసిఎస్‌ల ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా ట్రాన్స్‌పోర్టు సభ్యులు రావుల మురళి, మార్కెట్, సొసైటిల డైరెక్టర్లు, రైతు సంఘాల నాయకులు, ఎఇఓలు, పంచాయతి కార్యదర్శులు, అభ్యుదయ రైతులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మతోన్మాదానికి ప్రత్యామ్నాయం కమ్యూనిజం

*కేసముద్రం, జూన్ 24, ప్రభాతవార్త*




బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల మతోన్మాదానికి ప్రత్యామ్నాయం కమ్యూనిజమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి అన్నారు. కొత్తూరులో మంగళవారం పార్టీ మహాసభలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాదం పేరుతో అరాచక పాలన సాగిస్తున్నదన్నారు. కులం, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ లౌకికవాదానికి చిచ్చు పెడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు అంటగడుతున్నదన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అంతం చేస్తూ అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను విదేశాలకు అమ్ముకోవాలని చూస్తున్నారన్నారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు.3న జరిగే మండల మహాసభలు, 5, 6 తేదీల్లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చొప్పరి శేఖర్, మంద భాస్కర్, సామ సారయ్య, అందె గురువయ్య, పవన్, అనిల్, శ్రీను, సుంరేందర్, సాంబ, అనిత, నరేందర్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల స్థానిక మోడల్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో సిఐ.పులి రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్ తో విద్యార్థులు యువకులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో, 9వ తరగతి, పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ లలిత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల జరిగే అనర్ధాలను ప్రజలకు వివరించి, 15 సంవత్సరాల వయసు మొదలుకొని 25 సంవత్సరాల వయసున్న విద్యార్థి యువకులు డ్రగ్స్ కు అలవాటై చదువుకు దూరంగా ఉండటం, అనారోగ్యాలకు గురి కావడం, వాటి తీవ్రత ఎక్కువ కావడం వల్ల అర్ధాంతరంగా చనిపోవడం మూలంగా, ఎన్నో కలలు పెట్టుకున్న తల్లిదండ్రులు పిల్లలు లేని అనాధలుగా మిగిలిపోయి ఒంటరి వారు కావడం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ నిర్మూలన కోసం ఉక్కు పాదాన్ని మోపాలని పోలీస్ శాఖకు ఆదేశాలు ఇవ్వడం మూలంగా, పోలీస్ నార్కోటిక్ శాఖల వాళ్లు గంజాయి ఇతర మత్తు పదార్థాల సరఫరాను అణిచివేయడంలో పట్ల కృతులైనట్లు, ఈ మధ్య దుబాయిలో జరిగిన 138 దేశాల సమ్మిట్ లో తెలంగాణ నార్కోటిక్ విభాగానికి మంచి గుర్తింపు రావడం తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ పైన తీసుకున్న చర్యలకు నిదర్శనంగా భావించాలని పేర్కొన్నారు. ఒక




ప్రభుత్వమే బాధ్యత తీసుకోవడం కాకుండా సమాజంలో ఉన్నటువంటి వివిధ వర్గాలు కుల సంఘాలు ప్రజా సంఘాలు ప్రధానంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. విద్యార్థులు సెల్ ఫోన్కు బానిస కాకూడదని హితవు పలికారు. 12 సంవత్సరాల వదులుకొని 19 సంవత్సరాల ఉన్న పిల్లలు టీనేజ్ వయసులో ఇతర ఆకర్షణలకు లోనై విచక్షణ జ్ఞానాన్ని కోల్పోతారన్నారు. ఈ ఏజ్ లోనే పిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణంలోనే కాకుండా పల్లెలకు కూడా గంజాయి మహమ్మారి పాకిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట ట్రైన్ ఎస్సై శ్రావణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ విటల్, పోలీస్ సిబ్బంది వి ఖిల్, భాస్కర్, జ్యోతి, ఉపాధ్యాయులు రాజశ్రీ, తదితరులు ఉన్నారు.

## ఏఐఎస్ఎఫ్ గ్రామ అధ్యక్షులుగా పెండ్యాల బన్నీ కార్యదర్శిగా రామంచ హర్షద్.

ప్రభాత వార్త ఎల్కతుర్తి..



మండల మలోని గోపాల్ పూర్ గ్రామములో అల్ ఇండియా స్టుడెంట్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నుకోగాఅధ్యక్షులుగా బన్నీ.కార్యదర్శిగా హర్షద్ ను ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ భాషా బోయిన సంపత్ అన్నారు వారికి నియామక పత్రాన్ని అందించి ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఉపాధ్యక్షులుగా సభ్యులుగా. వారిలో శ్రీపతి రాంచరణ్,సహాయ కార్యదర్శులుగా చీదురాల సాయి గణేష్, శ్రీశాంత్, పెండ్యాల గణేష్ సిద్ధూ, అక్షయ్ , రాజు ఎన్నుకోగా కౌన్సిల్ సభ్యులుగా మామునూరు శ్రీకాంత్, చెరుకు పవన్ కళ్యాణ్, రావుల సిద్దు, కంచర్ల పున్నం, గండికోట సురేష్, రామ్ చరణ్ గండికోట, అరుణ్ సాత్విక్, వరుణ్, సంజయ్, వల్లెపు సిద్ధూ, కంచర్ల సాత్విక్, చీరాల విగ్నేష్, మణిదీప్, అఖిల్, రాజుల ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆలిండియా స్టూడెంట్ ఫెడరేషన్ సీనియర్లు నాయకులతో నడుచుకుంటూ ముందుకు పోయి ప్రభుత్వము ప్రైవేటు పాఠశాలల పై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విద్యాభివృద్ధి కోసం పాటుపడతామని ప్రవేట్ పాఠశాలలపై నిఘా పెంచి క్వాలిపై టీచర్లు పై పాఠశాల రిజిస్ట్రేషన్ పర్మిషన్ లపై ఫోకస్ చేస్తామని వారు ఈ సందర్భంగా అన్నారు

# ఉద్య మాల హక్కుల సాధనకై 5పోరాటమే నా ఊపిరి

.ప్రభాతవార్త ఎలుకతుర్తి



. ఎల్కతుర్తి మండల లోని గోపాలపురం గ్రామ నివాసి నిమ్మల మనోహర్ తెలంగాణ ఉద్యమ పోరాటంలో కీలక పాత్ర వహించి జైళ్ళ పాలైన చరిత్ర నిర్మల మనోహర్ ది అని విద్యార్థి దశ నుండి పలు ఉద్యమ కార్యక్రమాలలో పాల్గొని అంచలంచలుగా ఎదుగుతూ తన ప్రస్థానాన్ని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను యుద్ధ నౌకగా పేరు గ్నాచినా చరిత్రకారుడు అని కొనియాడుతూ ఆయనకు రాష్ట్ర తెలంగాణ ఉద్యమ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం గ్రామస్తులు మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నిర్మల మనోహర్ మాట్లాడుతూ 2001లో తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించి పోలీసు దెబ్బలు రాస్తారోకలు వంట వార్పు రైలు రోకో పలు కార్యక్రమాలు చేస్తున్న సమయంలో పోలీసు దెబ్బలకు భయపడకుండా ఉద్యమాన్ని చరిత్ర సృష్టించిన నాకు ఈ పదవి ఇవ్వడం తెలంగాణ ఉద్యమకారులకు దక్కుతుందని ఊపిరి ఉన్నంత వరకు తెలంగాణ ఉద్యమ కారుల వైపు నేను సైతం ఉంటానని ఈ సందర్భంగా మీడియా ద్వారా వారు వివరించారు... ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ ఆధ్వర్యంలో నియామక పత్రం తీసుకొని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు....

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత ఊరి ప్రజలది

నడికూడ, జూన్ 24,ప్రభాతవార్త:

నడికుడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు ప్రభుత్వము అందించిన ఉచిత రాత పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరము నుండి ఒకటవ తరగతి నుండి 5వ తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాలను అందజేస్తుందని అన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు,రాత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రాగి జావా, వారానికి మూడుసార్లు కోడిగుడ్లు, అన్ని ఉచితంగా కల్పిస్తున్నది.కావున విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత ఊరి గ్రామ ప్రజలది మరియు తల్లిదండ్రులదని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఒకటవ తరగతికి మూడు, రెండవ తరగతి మూడు, మూడో తరగతి నాలుగు, నాలుగవ తరగతికి ఐదు, ఐదవ తరగతి ఆరు నోటుబుక్కులను ఉచితంగా అందజేసిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్ మేకల సత్యపాల్, అంగన్వాడీ టీచర్స్ బీముడు లక్ష్మీ ॠ, నందిపాటి సంధ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థాయిని మించి మాట్లాడొద్దు.. ఖబర్దార్:

### మండల మహిళా కాంగ్రెస్ నాయకులు

భీమదేవరపల్లి జూన్ 24 ప్రభాతవార్త:



స్థాయిని మించి మాట్లాడొద్దని బిజెపి నాయకులను మండల కాంగ్రెస్ నాయకురాలు హెచ్చరించారు. మంగళవారం రోజున మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిదురాల స్వరూప మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 18 నెలల్లో అనేక అభివృద్ధి పనులు చేపడుతుంటే ఓర్వలేక అవాకులు చివాకులు మండలబిజెపి నాయకులు మాట్లాడుతున్నారని ఖబర్దార్ అని హెచ్చరించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ల పేరుతో పేదలకు ఇండ్ల పంపిణీ చేయక చేతులెత్తేసిన సందర్భంలో బిజెపి పార్టీ చేతులు ముడుచుకుని కూర్చుందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో నిరుపేదలకు ఐదు లక్షల ఆర్థిక సహాయంతో ఇందిరమ్మ ఇల్లు పథకం మంజూరు చేసి పేదల్లో ఆనందభాష్పాలు నింపుతుంటే ఓర్వలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణంలో ముడి సరుకులకు పెంపునకు స్థానిక మంత్రికి సంబంధం ఉన్నట్టుగా మాట్లాడడం మతిస్థిమితం లేని స్థాయికి మించిన మాటలని మరోసారి మాట్లాడవద్దని హెచ్చరించారు. బిజెపి పార్టీ స్థానిక కేంద్రమంత్రి బండి సంజయ్ నియోజకవర్గం ప్రజా సమస్యలపై పర్యటించలేదని ఆగ్రహించారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శారద మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొక్కల స్రవంతి, అన్నపూర్ణ ప్రజల మహిళా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు

## వ్యసనాలకు బానిస కావొద్దు:

భీమదేవరపల్లి జూన్ 24 ప్రభాతవార్త:



భవిష్యత్తులో వ్యసనాలకు బానిస కావద్దని విద్యార్థులకు ఎస్ఐ సాయిబాబు సూచించారు. మంగళవారం రోజున గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై సాయి బాబు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే విద్యతోనే సాధ్యమని అన్నారు. విద్యుత్ జ్ఞానం పెంచుకోవాలి కానీ చెడు విసనాలైన మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా మంచి స్నేహం పెంచుకొని భవిష్యత్తుకు మార్గదర్శకులుగా ఉండాలని విద్యార్థులను కోరారు. సమాజంలో చెడు వ్యసనాలు ఆకర్షిస్తాయని, మంచి కఠినంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు , పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా సంబరాల్లో జిల్లా కలెక్టర్

జూన్ 24 ప్రభాతవార్త:

ముల్కనూర్ లో రైతు భరోసా సంబరాల్లో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు. మంగళవారం రోజున ముల్కనూర్ రైతు వేదిక నందు ఏర్పాటుచేసిన సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ రైతు భరోసా సంబరాల్లో ప్రత్యక్ష ప్రసారంలో జిల్లా కలెక్టర్ స్నేహబరీష్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రవీంద్ర , డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఎమ్మార్వో రాజేష్ ఎంపీడీవో వీరేశం ఏడి సోముల నాయక్ మండల వ్యవసాయ అధికారి పద్మ, రైతులు సీనియర్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా కొలుకూరి రాజు తదితర మండల పరిధిలోని రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులుగా గంగారపు.

రాజు మాధిగా.ప్రభాత వార్త ఎలుకతుర్తి మండల లోని దామెర గ్రామానికి చెందిన గంగారపు రాజును గ్రామ అధ్యక్షులు గా ఎన్నుకున్నా న్నట్లు. వారన్నారు గ్రామస్తుల ఆధ్వర్యములో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, ఎం ఎస్పీ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ఆదేశాల మేరకు ఈ క మీటిని నిర్వహించి పలు గ్రామాల్లో కమిటీలు వేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అభివృద్ధి కోసం కమిటీలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు నూతన కమిటీల నిర్మాణం మరియు ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలు నిర్మించుకొని జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడులను ఘనంగా జరుపుకోవాలి అనే కార్యక్రమంలో భాగంగా.. ఎమ్మార్పీఎస్ మండల కో ఇంచార్జ్ అడ్డూరి అనిల్ ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ అడ్డూరి అనిల్ మాదిగ, బొంకూరి కార్తీక్ మాదిగ యాజరయ్యారు ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులుగా ఎన్నికైన గంగారపు రాజుమాట్లాడుతూ. నా ఎన్నిక పట్ల సహకరించిన. పేద్ధలకు గ్రామస్థులకు పెరు పేరున రుణపడి ఉంటాను వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు..

# కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలం



**బచ్చన్నపేట, జూన్ 24 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే రైతు భరోసా అందించిందని రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే రైతుభరోసా అందించిందని రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. మంగళవారం బచ్చన్నపేట మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల వరుసగా రైతుబంధు అందించిందని, కాంగ్రెస్ అధికారంలో వచ్చాక రెండేళ్లు ఎగ్గొట్టిందని విమర్శించారు. తిరిగి ఇప్పుడు ఒక్కసారి రైతుబంధువేసి సంబురాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం స్థానిక సంస్థలు ఎన్నికల్లో తిరిగి ఓట్లు పొందేందుకే ఈ రైతు భరోసా వేసిందన్నారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ హయాంలో పదేళ్లు రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ప్రతి చెరువు గోదావరి జలాలతో కలకల లాడిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చెరువులు కుంటలు ఎండిపోయాయని ఎక్కిరిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రా రెడ్డి, మాజీ ఎంపిటిసి కర్నాల వేణు గోపాల్, నాయకులు బాలచందర్, బోడిగం గోవర్ధన్ రెడ్డి, కాపర్తిహరిప్రసాద్, గుర్రాల అనిల్ రెడ్డి, వందిపెళ్లి సిద్దిరాంరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



## స్పాట్ అడ్మిషన్స్ ఈనెల 30వరకు పొడగింపు

## - ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మీ



**జనగామ టౌన్, జూన్ 24 (ప్రభాతవార్త):** జనగామ జిల్లాకేంద్రంలోని పెంబర్తిలోగల మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్‌ని మరొకసారి పొడిగిస్తూ ఈనెల24వ తేదీ నుండి 30వ తేదీ వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కె.భాగ్యలక్ష్మీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలలో బీస్సీ ఎంపీసీ, ఎమ్ఎస్సిఎస్, ఎమ్ఇసిఎస్, ఎమ్ పిసిఎస్, బీజడ్సి, బి.కామ్ సిఏ, బి.ఏ (ఇహెచ్‌పి) కోర్సులు ఉన్నాయని, ఇంటర్ పాస్ అయిన ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 30లోగా కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు హాస్టల్ వసతి, యూనిఫామ్, నోటుబుక్స్, ట్రాక్ సూట్, బెడ్ షీట్లు, ప్రతి నెల కాస్మోటిక్ అమోంట్ 275/రూపాయలు, అందజేస్తామని వారు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 7013310928, 9441255110 నంబర్లను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మీ కోరారు.

## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన బీఆర్ఎస్‌నాయకులు



**బచ్చన్నపేట, జూన్ 24 (ప్రభాతవార్త):** ఎమ్మెల్యే పల్లాను బచ్చన్నపేట బీఆర్ఎస్‌నాయకులు పరామర్శించారు. ఇటీవలే ప్రమాదవశాత్తు గాయపడిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా మంగళవారం బచ్చన్నపేట నాయకులు, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ భావండ్ల కృష్ణంరాజు, మాజీ ఎంపీటీసీల ఫోరం దూడల కనకయ్య, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కోనేటి స్వామి, పర్వతం మధు ప్రసాద్, నాగిరెడ్డి వెంకట్ రెడ్డి, పంజాల శ్రీధర్ గౌడ్, మహమ్మద్ ఆజాం, వినయ్ కుమార్, మీసా శ్రీనివాస్, సిద్ది రాములు, గుర్రాల నర్సిరెడ్డి, ఐలయ్య, షబ్బీర్, కోడూరు శివకుమార్, గూడసిద్ధారెడ్డి, జూకంటి కిష్టయ్య, కవ్వం కరుణాకర్‌రెడ్డి పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



**తరిగొప్పుల, జూన్ 24 (ప్రభాతవార్త):** తరిగొప్పుల మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏపీ సీడ్స్ మాజీ డైరెక్టర్, గ్రామ ప్రధాన దాత అర్జుల సంపత్‌రెడ్డి మంగళవారం ఉచితంగా క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా తోడుంటానని, తదనుగుణంగా విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలోకూడా ముందంజలో ఉంటూ, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్మాస్టర్ వెంకట్ రెడ్డి, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ వీరాస్వామి, ఏపిపిసి చైర్మెన్ సుంకరి పారిజాత, ఉపాధ్యాయ బృందం సంతోష్ కుమార్, సుదర్శన్ బాబు, పైడి రాజు, మధు, సుజాత, స్వరూప పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్



**నర్మెట, జూన్ 24 (ప్రభాతవార్త):** మండల కేంద్రంతోపాటు వెల్దండ హనుమంతాపురం రైతువేదికలలో మంగళవారం ఏర్పాటు చేసిన రైతునేస్తం సీఎం వీడియో కాన్ఫరెన్స్కు వ్యవసాయశాఖ అధికారులు ఏర్పాటు చేయగా రైతులు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. 9రోజులలో 9వేల కోట్ల రైతు భరోసా రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం హర్షనీయమని పలువురు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ వైద్యం శ్రీకాంత్, ఏవో టెక్నికల్ బుర్ర మమత, జగదీష్, భూక్య అనిత, గోనెల కన్నయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రాజుబోయిన లక్ష్మీనారాయణ, ప్రజ్ఞాపురం శ్రీధర్, భూపతిరెడ్డి, గొల్లపల్లి కుమారస్వామి, బండి అశోక్, కె.రామకృష్ణ, మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి ఆదర్శవంతుడు



**నర్మెట, జూన్ 24 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం చేతుల ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదర్శప్రాయుడని డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి అన్నారు. రైతుల బ్యాంకుఖాతాలలో రైతు భరోసా రూపాయలు జమైన సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ప్రజ్ఞాపూర్ శ్రీధర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణితో కలిసి సీఎం చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు రాజుపోయిన లక్ష్మీనారాయణ, జిల్లా మండల నాయకులు గొల్లపల్లి కుమారస్వామి, బండి అశోక్‌కు బాలచందర్, బైరగోని అంజయ్య, పండ్ల బాలనర్సు, రామకృష్ణ, భూస అంజయ్య, వంగాల గోవర్ధన్, భూపాల్‌రెడ్డి, శివరాత్రి మహేష్, బాల్ సింగ్, తీగుళ్ల భూపతిరెడ్డి, యాదగిరి, బుర్ర రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన రాజయ్య




**రఘునాథపల్లి, జూన్ 24 (ప్రభాతవార్త):** మండలంలోని ఖిలా షాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ వార్డు సభ్యురాలు శాగ శ్రీలత మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మంగళవారం ఖిలాషాపూర్ గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాన్ని ప్రగడ సానుభూతి తెలియజేశారు. మృతురాలు శ్రీలత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అలాగా అండగా ఉంటుందన్నారు. పరామర్శించిన వారిలో మండల కన్వీనర్ ముసిపట్ల విజయ్, కావటి రాజయ్య, శాగా సురేష్, కొడిదేటి శంకర్, ఆరూరి కుమార్, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో వృద్ధుడు మృతి

**నర్మెట, జూన్ 24 (ప్రభాతవార్త):** మచ్చుపాడుకు చెందిన మామిడాల రాజయ్య డెబ్బై సంవత్సరాలు సోమవారం రాత్రి పాముకాటుకు గురికాగా జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేర వరంగల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతునికి భార్య వివాహితులైన కుమారుడు, కుమార్తె ఉన్నారు. నిరుపేద రాజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

## భూభారతి సాంకేతిక సమస్యతో రైతులతిప్పలు



**తరిగొప్పుల, జూన్ 24 (ప్రభాతవార్త):** తరిగొప్పుల మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గత రెండు రోజుల నుండి సాంకేతిక సమస్య అంటూ భూభారతి పనిచేయడం లేదని అధికారులు చెప్పడంతో మండల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఖరీఫ్ సీజన్ కావడంతో వ్యవసాయ పనులు వదులుకొని కూలీలను పెట్టి తహసిల్దార్ కార్యాలయంకు రాగా సర్వర్‌లోపాలతో పనులు కాక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూభారతి వచ్చిన నుండి సమస్యల నిలయంగా తయారైందని, ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

నల్లబెల్లి, జూన్ 24, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బెస్ట్ అవేలబుల్ స్కూల్ స్కీమ్‌కు సంబంధించిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఈ నిధుల విడుదల కోసం స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవేలబుల్ స్కూల్ స్కీమ్ ద్వారా నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఒకటవ తరగతి నుండి 4వ తరగతి వరకు డేస్కాలర్, 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో డ్రా పద్ధతిన విద్యార్థులకు అడ్మిషన్ కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రైవేటు పాఠశాలలకు ఫీజులు చెల్లిస్తుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం అప్పటి ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రావాల్సిన అవకాశాలను రాకుండా పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేవారు. దీంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను పాఠశాలలకు తీసుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న పాఠశాల బిల్లులను విడుదల చేసి వెనుకబడి ఉన్న తరగతి విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు ప్రైవేటు పాఠశాలల్లో ఉన్న అవకాశాన్ని కొనసాగించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి అనిల్, బొట్ల దయాకర్, లావుడ్య మొగిళినాయక్, నాగెల్లి సురేష్, టిఆర్ఎస్‌వి మండల కన్వీనర్ గుగులోతు రాముసాయక్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలి

### -ఏఐఎఫ్‌డిఎస్ ర్రాష్ట ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త

అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలని ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున అన్నారు. మంగళవారం వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్‌కి కార్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి(ఏఐఎఫ్‌డిఎస్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మెమోరండం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ నర్సంపేట పట్టణ కేంద్రంలోని 25 ప్రైవేట్ పాఠశాలలను పర్మిషన్ ఉంటే అనధికారికంగా 9ప్రైవేట్ పాఠశాలలు అందులో ముఖ్యంగా



గీతాంజలి స్కూల్, డఫోడిల్స్ హైస్కూల్, విజ్డమ్ హైస్కూల్, మదర్స్ ల్యాండ్ హైస్కూల్, కేవీఎస్ఆర్, శ్రీ అభ్యాస్ హైస్కూల్, ఎస్‌పిఎస్ హైస్కూల్ తదితర స్కూల్స్ అనుమతి లేకుండా నిర్వహిస్తురని వారు ఆరోపించారు. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రైవేట్, పాఠశాలల యాజమాన్యాలు ఇష్టా రాజ్యాంగ వివరిస్తున్న కూడా స్థానికంగా ఉన్నటువంటి మండల విద్యాశాఖ అధికారులు చూసి చూడకుండా వదిలేయడం సిగ్గుచేటని వారు అన్నారు. నర్సంపేట పట్టణంలో అనధికారికంగా నడపబడుతున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలపై డిఇఓ సమగ్ర విచారణ జరిపించి తక్షణమే వాటిని మూసివేసి, విద్యశాఖను తప్పుదోవ పట్టిస్తున్న ఆ స్కూల్ యాజమాన్యాలపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, ఏఐఎస్‌డిఎస్ జిల్లా నాయకులు పోలబోయిన రాజు, జావాజి శ్రీజిత్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణి



నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త

పట్టణంలోని 1వ వార్డుకు చెందిన భోగ కొమురయ్య అకాల మరణం చెందగా వారి కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 50 కేజిల బియ్యాన్ని 1వ వార్డు ఇంచార్జి లక్కర్స్ రమేష్ అందించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందికట్ల వీరేష్, సీనియర్ నాయకులు గొల్లపల్లి కిష్టయ్య, పట్టణ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, ఎరుకల రమేష్, శ్రీరామ్‌శెట్టి రాజు, చిలువేరు కమలాకర్, నల్లెడ సతీష్, మేక వెంకన్న, శ్రీరామ్‌శెట్టి సురేష్, బత్తుల శివకృష్ణ, గట్ల సందీప్, బోళ్ల చిన్న, బోగ రాజేష్, గోపి, బోళ్ల వెంకటేష్, సద్దాం ఎండి. హరీఫ్, ఎండి బాబా, పెండ్యాల మల్లేష్, సాంబరి రవి, పులిపాక కట్టయ్య, శ్రీరామ్‌శెట్టి భరత్, గద్దె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



నల్లబెల్లి, జూన్ 24, ప్రభాతవార్త

అర్హులైన ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో ఇటీవల ప్రారంభమైన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం మంజూరి పత్రాలను లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అందేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి పేదవాడి సొంత ఇంటి కలలు నిజం చేయడమే ఎమ్మెల్యే దొంతి లక్ష్యమన్నారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా గృహ నిర్మాణ పథకాన్ని ముగ్గుపోయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, మాజీ వార్డు సభ్యులు సిద్ద స్వామి, ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్దిదారులు, పాల్గొన్నారు.

## సఖి సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



ఖానాపురం, జూన్ 24, ప్రభాతవార్త

సఖి సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సఖి సెంటర్ కేసు వర్కర్ స్వప్న, ఉమెన్ హబ్‌జెండర్ స్పెషలిస్టు హరిత అన్నారు. ఖానాపురం మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో కొత్తూరు గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు సఖి సెంటర్ వరంగల్ వారు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహిళా శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో సఖి సెంటర్ పనిచేస్తాయని మహిళలకు పిల్లలకు అందించే సెంలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు, మహిళ హెల్ప్‌లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ కరుణ, వీవోఏ వెంకటమ్మ, శారద, ఏడబ్ల్యూటీ సుజాత, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## రాజుపేటలో పీఎం జనమన్ గ్రామ సభ



నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త

మండలంలోని రాజుపేట గ్రామంలో మంగళవారం ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకం క్రింద గ్రామంలో ఉన్న గిరిజనుల అవసరాలు తీర్చాలని తెలిపారు. రేషన్ కార్డులు కుల ఆదాయ సర్టిఫికెట్లు ఆయుష్మాన్ భవ స్కీమ్ క్రింద టీబీ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. అదేవిధంగా ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు లేని వారికి కార్డులు ఇప్పించాలని అర్హులందరికి పెన్షన్లు, జాబ్‌కార్డు లేని వారికి కార్డు ఇప్పించి ఉపాధి హామి పనులు కల్పించాలని అదేవిధంగా బ్యాంకు సేవలు పీఎం కిసాన్‌కార్డులు, పోషణ అభియాన్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో రామ్మోహన్, వైద్య సిబ్బంది, ఐసిడిఎస్, ఏకేపి, రెవిన్యూ వెటర్నరి బ్యాంకు ప్రతినిధులు, ఐటిడిఎ ఉపాధిహామి తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన సదస్సు

చెన్నారావుపేట, జూన్ 24, ప్రభాతవార్త



ఇందిరమ్మ లబ్ధిదారులకు నేడు గ్రామపంచాయతీ ఆవరణంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని 400-600 చదరపు అడుగులు మాత్రమే కట్టాలని ప్రభుత్వం నిబంధనలను పాటించాలని హౌసింగ్ ఏఈ అన్నారు. లబ్ధిదారులు బెడ్ లెవెల్ త్వరగా పూర్తి చేస్తే వారి ఖాతాలో ఒక లక్ష రూపాయల జామ అవుతాయ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌యాదవ్, మార్కెట్ డైరెక్టర్ కోరే కుమారస్వామి, మాజీ ఎంపిటిసి ధోని కమలమ్మ మెంతుల రమేష్, కోల విజయ్, కందిక సునీల్, పంచాయతీ సెక్రటరి సురేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

నల్లబెల్లి, జూన్ 24, ప్రభాతవార్త

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని సీఐ ఎం.సాయిరమణ అన్నారు. మంగళవారం మండలంలోని రుద్రగూడెం కాకతీయ బ్రిలియంట్ స్టార్ హైస్కల్‌లో డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల విద్యార్థుల బంగారు భవిష్యత్ దెబ్బతింటుందని, సమాజంలో మనకున్న అన్ని సంబంధాలు తెగిపోతాయని అన్నారు. ట్రైని ఎస్ఐ తేజా మాట్లాడుతూ విద్యార్థులను డ్రగ్స్ ఎలా ఆకర్షిస్తాయో వివరించి వాటికి ఎలా దూరంగా ఉండాలని అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో




పాఠశాల కరస్పాండెంట్ ఎం.కమలాకర్‌రావు, పాఠశాల డైరెక్టర్లు, పీ.రమణారావు, జీ.రాజిరెడ్డి, ప్రిన్సిపాల్ రణదీర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల జులుం

## - అక్రమంగా పాఠ్య పుస్తకాల విక్రయాలు
## -ఎంఆర్‌పి రేట్ కన్నా ఎక్కువ ధరకు అమ్మకాలు
## -చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు

**భూపాలపల్లి, జూన్24, ప్రభాతవార్త**

ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ధరలకు పుస్తకాలు, తదితర విద్యార్థులకు సంబందించిన వాటిని యధేచ్ఛగా విక్రయాలు చేస్తున్నారు. ప్రవేట్ పాఠశాలలు అధిక ఫీజులు, డొనేషన్‌లతో సరిపెట్టుకోకుండా పుస్తకాలను ఎంఆర్‌పి రేటు కన్నా అధికంగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పలు ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యా సంవత్సరం ఆరంభం నుండి విక్రయాలు చేయటం జరుగుతున్నా సంబందిత విద్యాశాఖ అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఓ వైపు ఫీజులు, డోనేషన్ల దెబ్బతో బెంబేలు ఎత్తుతున్న తల్లిదండ్రులు తాజాగా పుస్తకాలపై అదనపు రేటు వసూలు చేయటం పట్ల తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రవేట్ పాఠశాలలు ఆవరణలో, కొన్ని పాఠశాలలు సమీపంలో దుకాణాలు పెట్టి తమ పాఠశాలకు చెందిన పుస్తకాలను అక్కడనే కోనుగోలు చేయాలని తల్లిదండ్రులను ప్రోద్భలం చేస్తున్నారు. ఆయా పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, టై బెల్ట్, యూనిఫాం, షూస్, ఇతర సామాగ్రి అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారు. నిభందనల ప్రకారం విక్రయాలు జరపరాదనే ఆదేశాలు ఉన్నప్పటికి సంబందిత విద్యాశాఖ అధికారుల అండతో యదేచ్ఛగా వ్యాపారం మాదిరిగా అమ్మకాలు చేయటం గమనార్హం. ఆయా పాఠశాలల సమీపంలో షాపులను ఏర్పాటు చేసినప్పటికి సంబందిత పాఠశాలలకు చెందిన పుస్తకాలను మాత్రమే అమ్మకాలు చేస్తున్నారు. అటువంటప్పుడు నిభందనలకు పాతర వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో పుస్తకాలను నిభందనలకు విరుద్ధంగా అమ్మకాలు చేస్తున్నట్లు సంబందిత శాఖ అధికారులకు విద్యార్థి సంఘాల నాయకులు పిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవటం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. గత మూడు రోజుల నుండి ఓ విద్యార్థి సంఘంకు చెందిన నాయకులు పిర్యాదు చేసినా పట్టించుకోలేదు.

### =బిట్స్ పాఠశాలలో విక్రయశాల సీజ్

భూపాలపల్లి పట్టణంలోని బిట్స్ పాఠశాల ఆవరణలో పుస్తకాలను విక్రయాలు చేస్తుండగా అఖిల భారత విద్యార్థి పరిషత్‌కు చెందిన నాయకులు మూడు రోజులుగా జిల్లా విద్యాశాఖ అధికారికి పిర్యాదు చేయటం జరిగింది. ఎటువంటి చర్య తీసుకోకపోవటంతో మంగళవారం బిట్స్ పాఠశాల ఆవరణలో పుస్తకాలు, యూనిఫాం, నోట్‌బుక్స్ తదితర వస్తువులను విక్రయాలు చేస్తుండగా జిల్లా, మండల విద్యాశాఖ అధికారికి పిర్యాదు చేశారు. అంతే కాకుండా పాఠశాలకు వెళ్లిన విద్యార్థి సంఘంకు చెందిన నాయకులను ఐడీ కార్డులను చూపాలని సంబందిత పాఠశాలకు చెందిన



సిబ్బంది దురుసుగా ప్రశ్నించటంతో దిక్కుతోచని పరిస్థితిలో డీఈఓకు మంగళవారం పిర్యాదు చేశారు. ఎట్టకేలకు మండల విద్యాశాఖ అధికారి దేవానాయక్ పాఠశాలకు వెళ్లగా పుస్తకాలు విక్రయాలు అమ్ముతున్నట్లు గుర్తించి విక్రయాలు చేసే గదిని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబివీపీ నాయకులు బంటీ, సాయితేజ, శశికాంత్, విఘ్నేష్, తేజ తదితరులు పాల్గోన్నారు.

### =పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

అడ్డగోలుగా పాఠశాలల ఆవరణలో అధిక ధరలతో పుస్తకాలు, యూనిఫాం, నోట్‌బుక్స్ విక్రయాలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ విభాగ్ హాస్టల్స్ ప్రతినిధి ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ఆరంభం నుండి ప్రవేట్ పాఠశాలల యజమానులు అధిక ధరలతో విక్రయాలు చేస్తున్నారని విద్యాశాఖ అధికారులకు పిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవటం లేదన్నారు. విద్యాశాఖకు చెందిన అధికారుల అండ ఉన్నందున యాజమానులు యధేచ్ఛగా అమ్మకాలు చేస్తున్నాయని ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరీ, ఆక్స్‌ఫర్డ్, ఎస్ఆర్ డిజీ, గ్లోబల్, శ్రీచైతన్య తదితర పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఎంఆర్‌పి ధరకంటే ఎక్కువగా అమ్మకాలు చేస్తున్నాయని, సంబందిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోని పక్షంలో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ప్రేమ్‌కుమార్ హెచ్చరించారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## అన్యాయం జరుగుతుంది....పట్టించుకోండి....
## సింగరేణి ఉన్నతాధికారులకు ఫిర్యాదు



**భూపాలపల్లి, జూన్24, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో గత కొన్నేళ్ల నుండి ప్రవేట్ సెక్యూరిటి గార్డులుగా పనిచేస్తున్న 47 మందికి అన్యాయం జరుగుతుందని, ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని సింగరేణి అధికారులకు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న వినతి పత్రాలను అందజేశారు. కొత్తగూడెంలోని ప్రధాన కార్యాలయంలో జీఎం పర్సనల్ కవితానాయుడు, జీఎం పర్చేస్ టి శ్రీనివాసరావు, జీఎం సెక్యూరిటి లక్ష్మీనారాయణకు వినతి పత్రాలను అందజేయటం జరిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో గత 10 సంవత్సరాల నుండి ప్రవేట్ సెక్యూరిటి గార్డులుగా 47 మంది పనిచేస్తుండగా, కొత్తగా టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పాత వారిని కాకుండా కొత్త వారికి అవకాశం కల్పించుటకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఇదే వృత్తిని నమ్ముకుని పనిచేసిన వారందరూ కొత్త కాంట్రాక్టర్ విధానం వలన వీదిన పడే అవకాశం ఉన్నందున తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు వర్కింగ్ ప్రసిడెంట్ డి బ్రహ్మానందం, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు ఎన్ సంజీవ్, ఎండి రాసుద్దీన్ తదితరులు పాల్గోన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



**తరిగొప్పుల, జూన్ 24 ప్రభాతవార్త :**

మల్లారెడ్డి నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్ వారు మంగళవారం మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో అర్జుల సంపత్ రెడ్డి అధ్యక్షతన ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో ప్రత్యేకమైన ఏడురకాల వైద్య సేవలు ఏర్పాటు చేసి అందులో సాధారణచికిత్స, పిల్లలకు సంబంధించిన చికిత్స, చర్మవ్యాధులు, సుఖవ్యాధులు, మానసిక వ్యాధులు, ఛాతివ్యాధులు, ఎముకలకు, కీళ్లకు, గర్భిణీ స్త్రీల గురించి, కంటి వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు, వ్యాధుల గురించి చికిత్సలు అందించి అవసరం ఉన్నవారికి ఆపరేషన్ కోసం గ్రామం నుండి ప్రత్యేకంగా ఉచితబస్సు ఏర్పాటు చేసి ఆపరేషన్ హైద్రాబాద్ ఆసుపత్రిలో చికిత్సలు చేసిన అనంతరం తిరిగి ఇంటికి పంపించడం జరుగుతుందని క్యాంప్ ఇన్చార్జిలు వినేష్, వెంకట్, ఓబుల్ రెడ్డిలు తెలిపారు.

## మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలి

**హుజూర్ నగర్ టౌన్, జూన్ 24, ప్రభాతవార్త :**

మత్తు పదార్థాలకు యువత విద్యార్థులు దూరంగా ఉండాలని హుజూర్ నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ రహిత తెలంగాణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేడు యువత గంజాయి, మద్యం, ఇతర మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. విద్యార్థులు యువకులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని రాణించి ఉన్నత స్థానాలకి ఎదగాలన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**నర్మెట, జూన్ 24 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతున్నాడని డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రులలో చికిత్స పొందిన అమ్మాపూరానికి చెందిన మోతే ఉప్పలమ్మకు 7500, బర్రె ప్రేమలతకు రూ.60వేలు, ఇప్పలగడ్డకు చెందిన బండి స్వరూపకు 60వేల విలువచేసే సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీమండల శాఖ



అధ్యక్షులు రాజబోని లక్ష్మీనారాయణ, బండి అశోక్ భూసంజయ్య గ్రామశాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, ఆనందాస్ నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, జూన్ 24, ప్రభాతవార్త**

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మృతుని కుటుంబానికి మెపా సంఘం దాతలు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన కన్నెబోయిన చందు ముదిరాజ్ ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు మెపా తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్ విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం గ్రామానికి చేరుకొని మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మెపా సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూ.7500 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, గ్రామ ముదిరాజ్ పెద్దలు ఉప్పరి కొమురయ్య, చిన్నస్వామి, అన్నెబోయిన అనిల్, వినోద్, సాదనబోయిన రాజు, బండారి కుమారస్వామి, ఎదురబోయిన అశోక్, ఉప్పరి ప్రవీణ్, ఉప్పరి వీరస్వామి, కొమురయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాటారం సబ్ పోస్ట్ మాస్టర్‌గా ములుకల్ల మధూకర్



**కాటారం, జూన్ 24, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని తపాలా కార్యాలయంలో గతంలో పనిచేసిన రజిని కుమార్ బదిలీపై పెద్దపల్లికి వెళ్తుండగా వారి స్థానంలో కొత్త పోస్ట్‌మాస్టర్‌గా కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన ములుకల్ల మధూకర్ విధుల్లో చేరారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ ప్రాంతంలో పనిచేసి బదిలీపై సొంత మడంలం కాటారంలో పోస్ట్‌మాస్టర్‌గా విధుల్లో చేరినట్లు తెలిపారు.

# జిల్లాలో రైతు భరోసా విజయోత్సవ పండుగ ...

### -ముఖ్యమంత్రి తో నేరుగా వీడియో కాన్ఫరెన్స్
### -రైతుల ముఖాముఖీ పాల్గొన్న జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ బ్యూరో ప్రభాత వార్త ,జూన్ 24:



జిల్లాలో రైతు భరోసా విజయోత్సవ పండుగను ఘనంగా నిర్వహించారు .. ముఖ్యమంత్రి తో నేరుగా వీడియో కాన్ఫరెన్స్ రైతుల ముఖాముఖీ కార్యక్రమంలో హైదరాబాద్ సచివాలయం నుంచి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రసంగించారు స్థానిక రైతు వేదిక ద్వారా ఏటిగడ్డతండ, రైతువేదిక నుండి రైతులతో,అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ చరిత్ర భూమి చుట్టూనే మన పోరాటాలు, త్యాగాలు. ఉన్న ఊరిని, సొంత భూమిని తల్లిదండ్రులతో సమానంగా చూసుకుంటామని, ప్రజా ప్రభుత్వంలో మా మొదటి ప్రాధాన్యత రైతులు.. ఆ తరువాత మా ఆడబిడ్డలు, ఉద్యమకారులు, విద్యార్థులు అని అన్నారు. ఆనాడు కేసీఆర్ రైతు బంధు ఎగ్గొడితే మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.7625 కోట్ల నిధులను విడుదల చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అప్పుల్లో కూరుకుపోయిన రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఆత్మగౌరవాన్ని నిలబెట్టామన్నారు. 25 లక్షల 35 వేల 964 మంది రైతులకు రూ. 20 వేల 617 కోట్లు వారి ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేశామన్నారు.ఆగస్టు 15, 2024 న రైతులను రుణ విముక్తులను చేశాం ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ చెప్పిండని, వడ్లు కొనం అని మాట్లాడిండని,కానీ ప్రజా ప్రభుత్వంలో వరి పండించండి.. చివరి గింజ వరకు కొనడమే కాదు, మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని మాట ఇచ్చామన్నారు.మా మాటపై నమ్మకంతో రైతులు దేశంలోనే అత్యధికంగా వరిపండించే రాష్ట్రంగా నిలబెట్టారు 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి దేశంలోనే తెలంగాణను మొదటి స్థానంలో నిలిపారు. దళారుల దోపిడీని నిలువరించి రైతును ఆదుకున్న చరిత్ర ప్రజా ప్రభుత్వానిది సాంబ వడ్లకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను క్యాన్సర్ బారిన పడేసి మాకు అప్పగించారన్నారు. 18 నెలల్లో 1 లక్షా 4 వేల కోట్లు కేవలం రైతుల కోసం ఖర్చు చేసిన రైతు ప్రభుత్వం మాది రైతును రాజుగా చేసి వ్యవసాయాన్ని పండుగ చేసిన ప్రజా పాలన మాది కాళేశ్వరం పేరుతో మీరు లక్ష కోట్లు కొల్లగొడితే.. 18 నెలల్లో రైతుల కోసం 1 లక్షా 4 వేల కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకున్న చరిత్ర మాది..వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వారిని ప్రోత్సహిస్తున్నాం.పాల్గొన్న జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా జిల్లాలో 205789 మంది రైతులకు రైతు భరోసా రూపాయలు 2434570876 వారి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలోవ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాస రావు, మురళీ, హార్టికల్చర్ అధికారి జి.మరియన్న, మహబూబాబాద్ మండలం వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎస్పి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న మహమ్మద్ అబ్దుల్ ఖదీర్

మరిపెడ, ప్రభాతవార్త:




మరిపెడ మండలానికి చెందిన మహమ్మద్. అబ్దుల్ ఖదీర్ మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ చేతుల మీదుగా పోలీస్ శాఖలో నూతనంగా చేరి ఎస్పీ కార్యాలయంలో వెల్ఫేర్‌లో రైటర్ గా విధులు నిర్వహిస్తూ అనతి కాలంలోనే అధికారుల యొక్క మన్నలను పొందిన ఖదీర్ సేవలను గుర్తించి ఎస్పీ ఉత్తమ పోలీస్ ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా కాదిర్ మాట్లాడుతూ సహకరించిన పోలీసులకు, అధికారులకు, ధన్యవాదాలు తెలియజేశారు. ప్రశంసా పత్రం అందించి నాయక బాధ్యతను మరింతగా పెంచారని అన్నారు.

## రైతు వేదికలలో రైతు భరోసా సంబరాలు

### రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖాముఖీ.

బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 24:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రమంతటా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా రైతు వేదికలలోని రైతులతో రైతు భరోసా పథకంపై ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం,కొత్తపేట రైతు వేదికలలో ఘనంగా నిర్వహించారు.రైతు వేదికల్లో రైతులు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా ఈ కార్యక్రమాన్ని పెద్దసంఖ్యలో రైతులు హాజరై ముఖ్య మంత్రి ప్రసంగాన్ని వీక్షి ంచారు. బయ్యారం రైతు వేదికలో వ్యవసాయ అధికారి రాంజీ,ఎమ్ పిడీఓ విజయలక్ష్మి ,గంధంపల్లి కొత్తపేట రైతు వేదిక వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో బయ్యారం మండల తహశీల్దార్ సిహెచ్.నాగరాజు,ఆర్ఐ సాయి సందీప్,ఏఈఓ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,సూరం సుధాకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ జూకంటి సీతారాం రెడ్డి,కారుబోతుల రామ్మూర్తి,గట్టు శ్రీనివాస్, బోడా సాయి క్రిష్ణ, సపవత్ రాందాస్,ఇస్మాయిల్,రైతులు కందేపూనేని సుధాకర్,చల్లా క్రిష్ణ,చాట్ల పాపారావు,బురా శంకర్,భూక్యా బాలకిషన్,బూర శ్రీను,పెన్గొండ పుల్లయ్య,పుల్లూరి బాలరాజు,ధారా రఘుపతి,గుర్రం అన్నపూర్ణ,భర్మవత్

## ఎస్బిఐ బ్యాంకులో సిబ్బంది కొరతతో బ్యాంక్ అధికారుల అవస్థలు

### -రైతు భరోసా డబ్బుల కోసం బ్యాంకులో కిక్కిరిసిన జనం

బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 24:



తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలలో ప్రభుత్వం జమ చేసింది. దీనితో మండలంలో రైతులు బ్యాంకుల వద్ద వారి ఖాతాలోని డబ్బులు తీసుకునేందుకు రైతులు బ్యాంకుల వద్ద క్యూ కట్టారు.మండలంలో 29 జీపీలు 17 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి.రైతు కుటుంబాలకు సుమారుగా 22 కోట్ల రూపాయలను రైతు పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం మంజూరు చేసింది.ఇంత వరకు బాగానే ఉన్నా మండల కేంద్రములోని ఎస్బిఐ బ్యాంకు వద్ద డబ్బుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వినియోగదారులు తెలిపారు. బ్యాంకులో సరిపడా సిబ్బంది లేక రైతుల ఖాతాలో డబ్బుల తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్నట్లు వారు తెలిపారు.బ్యాంకులో పర్మినెంట్ సిబ్బంది నలుగురు ఉండవలసి ఉండగా బ్రాంచ్ మేనేజర్,క్యాస్ ఇంచార్జి ఇద్దరు మాత్రమే విధులు నిర్వహించడం,క్లార్క్,ఫీల్డ్ ఆఫీసర్,పోస్టులు ఖాళీగా ఉండడంతో బ్యాంకులో సిబ్బంది కొరతతో బ్యాంకు అధికారులు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.బ్యాంకుకు వచ్చిన ఖాతాదరులకు సేవలు అందించడంలో, రైతులకు డబ్బులు చెల్లించడంలో ఇబ్బందులు లేకుండా ఉండాలంటే బ్యాంకులో తగిన సిబ్బందిని నియమించి ఖాతాదరులకు అసౌకర్యం లేకుండా చూడాలని ప్రజలు బ్యాంకు ఉన్నత అధికారులను వేడుకున్నారు.

## పివీ స్మృతి వన త్వరితగతిన పూర్తి చేయాలి

### - రైతులకు ఎరువుల కొరత ఉండదు
### - జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

భీమదేవరపల్లి జూన్ 24 ప్రభాతవార్త:

వంగరలోని పీవీ స్మృతి వనమును హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సందర్శించారు. మంగళవారం రోజున పివి స్వగ్రామ వంగర లోని పీవీ స్మృతి వనంలో సందర్శించిన మొక్క నాటిన అనంతరం వారు మాట్లాడుతూ పివి స్మృతి వన పనులను త్వరితగతిన రెండు రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథక లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా పేదలకు ఇసుక టోకెన్లు సంబంధిత అధికారుల ద్వారాఅందజేస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో రైతులకు ఎరువుల కొరత లేకుండా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్, డి ఆర్ డి ఓ శ్రీను, ఎమ్మార్వో రాజేష్ ఎంపీడీవో వీరేశం జిల్లా మండల సంబంధాలు అధికారులు తదితరులుపాల్గొన్నారు

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు


మహబూబాబాద్ టౌన్. జూన్ 24 ప్రభాత వార్త:



.ప్రభుత్వ భూములు పేదలు వేసుకున్న భూములకు వెంటనే పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు కోరారు. మంగళవారం కొరివి రోడ్ లోని 255 సర్వే నెంబర్లు పేదలు వేసుకున్న గుడిసెలపై మహబూబాబాద్ కోర్టులో అధికారులు 41 మందిపై పెట్టిన కేసు కు వీరు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నిరుపేదలైన వారు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే వాటిని 23 సార్లు అక్రమంగా తొలగించారని, అలాగే అధికారులు వారిపై అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలం ఇచ్చి ఇందిర ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీ మేరకు పేదలందరికీ ఈ స్థలాలను రెగ్యులరై చేసి ఇందిరమ్మ ఇళ్లను కట్టివ్వాలని కోరారు. మీరందరూ గిరిజనులు దళితులు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారని తెలిపారు. ఈ కేసులో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, నల్లమాస బేబీ, పిట్టల శైలజ, చెట్ల మాధవి, షైనాబి, రజిని, రాయబారపు వీరభద్రం, విజయకుమారి, ఉప్పలయ్య, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపును పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్

మహబూబాబాద్ ,అగ్రికల్చర్ ,ప్రభాత వార్త జూన్ 24:



జిల్లా కేంద్రంలోని సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండేందుకు అదే విధంగా విష జ్వరాలు ప్రభలకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుల ను మంగళవారం సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ పరిశీలించారు , హస్తినాపురం కాలనీ సబ్ సెంటర్ అంబేద్కర్ నగర్ కాలనీ యూపీఎస్సీ సెంటర్ల ను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా ప్రజలను పరీక్షి ంచి మందులు ఇచ్చేముందు ఎక్స్పైరీ డేట్ చూసుకోవాలని కోరినారు అలాగే బిపి షుగర్ ఇచ్చే మందులను సమయానికి అందజేయాలన్నారు అలాగే ఈ సీజన్లో వచ్చే జ్వరాలకు నొప్పులకు సంబంధించిన మాత్రలను ఇవ్వలన్నారు కాలనీ నందు మురికి కాలువలను పరిశీలించి తిమోపోస్ చెల్లించి బ్లీచింగ్ వేయించి మున్సిపల్ సహకారం తీసుకొని శుభ్రపరచాలని కోరినారు అలాగే జ్వరం అనగానే రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపాలని కోరినారు ఈ కాలంలో వచ్చే వ్యాధుల నుండి ప్రజలకు దోమతెరలు వాడాలని అలాగే ఎప్పుడు వండిన వేడి పదార్థాలు అప్పుడే భుజించాలని వారికి తెలియజేయడం జరిగినది సిబ్బంది అందరూ కూడా సబ్ సెంటర్ నందు ఉండి సేవలందించాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉమారాణి మరియు ఆశలు ఉపేంద్ర నాగలక్ష్మి ్మ పార్వతి మాజీ కౌన్సిలర్ చెన్నై కూడా శోభ తదితరులు ప్రజలు పాల్గొన్నారు

# అనతి కాలంలోనే ఆకాశానికి ఎదిగిన మహానేత రేవంత్ రెడ్డి

## మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దోజు వెంకన్న

మరిపెడ, ప్రభాతవార్త:
అనతి కాలములోనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల మన్ననలను పొంది ఆకాశా మంత ఎత్తుకు ఎదిగిన మహానేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల. రేవంత్ రెడ్డి అని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మద్దోజు. వెంకన్న అన్నారు. మంగళవారంమరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్, (ప్రభుత్వ విప్) డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్. రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినందుకు గాను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ జాటోత్. రామచంద్ర నాయక్ , మహబూబాబాద్ ఎంపీ పోరిక. బలరామ్ నాయక్ కు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అనతి కాలములోనే ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, పేద మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు, విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీల పెంపు, 21లక్షల మంది రైతులకు



రుణమాఫీ ,సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్, భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి అమలు, ఎకరాకోకటికి 12 వేల రూపాయల రైతు భరోసా, నియోజకవర్గంలో 4000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు. వెంకన్న ,చింతోజు, ధనమ్మ, నవిల. సావిత్ర, బేతమల్ల. శ్రీను, బొడ్డు. వీరన్న, బంటు. వీరభద్రం, ఉల్లోజు. జానయ్య, మద్దోజు. మురళి,చలమల్ల. మహేష్, మోర. సైదులు, ఆలువాల. మల్లయ్య,గోరంట్ల. అవిలమల్లు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువ నాయకులు, పార్టీ కార్యవర్గ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్

జూన్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్
:మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో యువత భవిత నిర్వీర్యం అవుతుందని జిల్లా రెవిన్యూ అధికారి వైవి గణేష్ అన్నారు.మిషన్ పరివర్తన నషా ముక్త్ భారత్ అభియాన్ వారాంతపు కార్యక్రమాల్లో (2026 జూన్) భాగంగా మంగళవారం రోజున మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై మహిళలు పిల్లలు దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్వో గణేష్ మాట్లాడుతూ నేడు మాదకద్రవ్యాలు చాక్లెట్ బిస్కట్ రూపంలో పాఠశాల కళాశాల సమీపంలోని షాపుల్లో అమ్ముతున్నట్లు అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని, వీటిపట్ల తల్లి తండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులను అప్రమత్తం చేయాలని అన్నారు.దేశ సంపదగా భావించే యువత పార్టీల పేరుతో సరదాగా మత్తు పదార్థాలను సేవించి వాటికి బానిసలై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, యువశక్తి ముందు ఏది సాటిరాదని యువత తలచుకుంటే ఉన్నత స్థానాల్లో ఉంటారని, కన్న తల్లి తండ్రుల కలలను సాకారం చేయాలంటే ఉన్నత విద్యతో పాటు ఉన్నత ఆశయాలతో బ్రతకాలని అన్నారు. అశాశ్వత ఆనందాలకు అలవాటు కన్నతల్లి తండ్రులకు శోకం మిగిల్చవద్దని సూచించారు.హనుమకొండ ఏసిపి నరసింహ రావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణాపై పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉన్నదని, మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీస్ శాఖకు తెలియచేయాలని టాస్క్ ఫోర్స్, నార్కోటిక్ విభాగం చర్యలు తీసుకుంటారని అన్నారు.టీజీనాబ్ ఏసిపి సైదులు మాట్లాడుతూ విలువైన జీవితాన్ని మాదక ద్రవ్యాల దుర్వినియోగం నాశనం చేసుకోవద్దని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియచేసారు.సైకియాట్రిస్ట్ డాక్టర్ కె ప్రహసిత్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లా యాక్షన్ ప్లాన్ ప్రకారం జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సుల నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులను ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ మహిళా శిశు దివ్యాంగులు మరియు వయో వృద్ధుల శాఖాధ్వర్యంలో నిర్వహించి ప్రతి కార్యక్రమంలో




మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.కేర్ అండ్ క్యూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య రవి కుమార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు దుర్వినియోగం, అక్రమ రవాణాపై నిరంతరం అవగాహన కల్పించాలని సమస్య ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ లక్ష్య సాధన దిశగా విద్యార్థులు కృషి చేసి కన్నవారి కలలను నెరవేర్చాలని అన్నారు.కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ అరుణ కుమారి, ఇన్చార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్,ఎఫ్ఆర్వో రవి కృష్ణ, సఖి అడ్మిన్ పీ హైమావతి, జిల్లా మహిళా శక్తి కో ఆర్డినేటర్ డి కళ్యాణి, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది స్వర్ణ , రజిత, తేజశ్విని, మానస, తదితరులు పాల్గొన్నారు, కాగా కార్యక్రమం అనంతరం మాదక ద్రవ్యాలు దుర్వినియోగంపై నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

# టిడిపి మండల అధ్యక్షుడుగా : చాగంటి

బొమ్మలరామారం జూన్ 24 ప్రభాతవార్త
: టిడిపి పార్టీ మండల అధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన చాగంటి బాల నరసింహులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మదిరాజు భవన్ లో గ్రామ శాఖ అధ్యక్షులు పాదం కృష్ణ మదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆలేరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రేగు బాల నరసింహ. పరిశీలకులు జెర్రి పోతుల కుమార్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో బాలరాజ్ దాసరి బాల్ రెడ్డి స్థానాల రవీందర్ భైరబోయిన నరసింహ దాసరి జనార్దన్ రెడ్డి , గుంటూరు బాల నరసింహ పంజా శ్రీను కాట్రో తమ్ముడు పాదం కిష్టయ్య మేకల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలి

## మండల విద్యాధికారి సురేష్ రెడ్డి



బీబీనగర్, జూన్ 24 ప్రభాతవార
:ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు దాతల సహకారం అభినందనీయమని మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి అన్నారు. మండలంలోని జమీలపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మాజీ ఎంపీపీ కాటేపల్లి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్మిడి సుభాష్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన షూలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎరుకల పాండురంగం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ యాదవ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# వరంగల్ జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 24:



ఆపరేషన్ కగార్ పేరుతో మారణ హోమాన్ని అపాలని మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం వెంటనే శాంతి చర్చలు ప్రారంభించాలని ఉత్తర భారతంలో ఏజెన్సీలో పోలీసు బలగాలను వెనక్కి రప్పించాలని ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల కనీజసంపదను కార్పొరేట్ సంస్థలకు బహుళజాతి కంపెనీలకు అప్పజెప్పటం కోసమే ఆపరేషన్ కగార్ అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.జూన్ 25న వరంగల్ జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిర్వహించే రాష్ట్ర సదస్సుకు పార్టీ శ్రేణులు విప్లవ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు 5 షెడ్యూల్ 6 షెడ్యూల్ లో ఉన్న భూభాగాలు అడవులపై ఆదివాసులకే హక్కులు ఉన్నాయని రాజ్యాంగం చట్టాలు చెబుతున్నప్పటికీ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాపాడతామని ప్రమాణం చేసిన మోడీ సర్కార్ వాటి అమలును తుంగలో తొక్కి దేశ సంపదను ముఖ్యంగా ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను బడా పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు తెగ నమ్ముటానికి చట్ట సవరణలు చేస్తూ ఆదివాసీల హక్కులను హరించి వేస్తున్నారన్నారు.కనీస పౌర ప్రజాస్వామ్య హక్కులను హరించి వేస్తూ 2026 మార్చి చివరి నాటికి నక్సలైట్లను అంతమొందిస్తామని హెచ్చరికలు జారీ చేస్తూ ప్రకటనలు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. నక్సలిజాన్ని అంతం చేయడం హిట్లర్ కే సాధ్యం కాలేదని గుర్తు చేసుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇప్పటికైనా ఆర్ఎస్ఎస్ బిజెపి హిందుత్వ మతోన్మాద మోడీ సర్కార్ ఆపరేషన్ కగార్ వెంటనే నిలుపుదలచేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసులపై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఆపు చేయాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన అధికారులు

హసన్ పర్తి, జూన్ 24, ప్రభాతవార్త.
హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామాన్ని మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు పరిశీలించారు. మండలంలో పెంబర్తి గ్రామాన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పైలెట్ గ్రామంగా ఎన్నుకున్న విషయం తెలిసిందే. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఏ దశలో ఉందో పరిశీలించుటకు డిసి రవీందర్ తన సిబ్బందితో గ్రామాన్ని సందర్శించారు.నూతనంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సిద్దార్థ నాయక్ ని ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున సన్మానించుకున్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు (ఆర్ఐలు) వార్డు అధికారులు(జూవీ) సదర్శించి ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు,బెస్మెంట్ లెవల్, రూఫ్ లెవల్,స్లాబ్ లెవల్ నిర్మాణంలు చూసి లబ్దిదారులతో మాట్లాడి నిర్మాణం,బిల్లుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారుల వెంట కమిటీ సభ్యులు జోరుక పూల,తాళ్లపెల్లి రమారమేష్,గోపాల్,కొయ్యడ సునీల్, సారం సుధాకర్, పరకాల హేమలత (పంచాయతీ కార్యదర్శి),చాతల్ల సదానందం, హౌజింగ్ ఏఈ లు నరేందర్ రాజ్,సరిత,ఇందిరమ్మ లబ్దిదారులు పాల్గొన్నారు.

# బీబీనగర్ లో రైతు నేస్తం

బీబీనగర్, జూన్ 24 ప్రభాతవార్త
:రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు నేస్తం కార్యక్రమాన్ని బీబీనగర్, పడమటి సోమారం, రాయరావుపేట రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుబంధు కార్యక్రమంపై రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, ప్రత్యేక అధికారి సుభాషిని, మండల వ్యవసాయ అధికారి సిహెచ్. పద్మ, అధికారులు మహేశ్వరి, అనూష రైతులు పాల్గొన్నారు.

## రేపు ఆదివాసీ హక్కులకై శాంతి చర్చల రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయండి

*కొత్తగూడ జూన్ 24 ప్రభాత వా*

భారత రాజ్యాంగం ఆదివాసి హక్కులు శాంతి చర్చల పై సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 25 న నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రాథమిక హక్కుల్లో జీవించే హక్కును (ఆర్టికల్ 21) గ్యారంటీ చేసిందన్నారు. ఆర్టికల్ 19 వాక్ స్వాతంత్ర్యపు హక్కును గ్యారంటీ చేసింది. దేశ పౌరులు తమ రాజకీయ భావాలను, హక్కులను, స్వేచ్ఛగా ప్రకటించడాన్ని ప్రచారం చేసుకోవడాన్ని అనుమతించింది. మూల ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు రాజ్యాంగంలో పొందుపర్చిన 5వ, 6వ షెడ్యూల్ను పూర్వపక్షం చేస్తూ కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల విధానాలను రూపొందించి అమలు చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో చేపట్టినదే "ఆపరేషన్ కగార్". ఆదివాసీ సమూహాల హననానికి ఉద్దేశించిన ఈ ప్రక్రియను నిలిపివేయాలని వారికి అండగా ఉన్న మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని 2025 జూన్ 25న వరంగల్ నగరంలో సిపిఐ ఎం. ఎల్ న్యూడెమోక్రసీ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు



నిర్వహిస్తోందన్నారు. దేశంలోని ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో విలువైన సహజ వనరులు విస్తారంగా నిక్షి ప్తమై ఉన్నాయి. నిక్షి ప్తమై ఉన్న ఈ సహజ వనరులను బడా కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం విధానాలు రూపొందించి అమలు చేస్తోంది. మూల ఆదివాసీ ప్రజల జీవన విధానానికి, వారి జీవించి హక్కు అస్తిత్వానికి, జీవ వైవిధ్యానికి, పర్యావరణకు అత్యంత ప్రమాదకరమైన ఈ వినాశకరమైన చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసి సమూహాలు, వారికి నాయకత్వం వహిస్తూ ఉద్యమిస్తున్న వారిని నిర్మూలించాలన్న ఉద్దేశంతో గత కొద్ది నెలలుగా మధ్యభారతంలో ఆపరేషన్ కగార్ ను చేపట్టి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. వేలాదిగా భద్రత బలగాలని మొహరించి ఆపరేషన్ కగార్ పేరిట నరమేధాన్ని సాగిస్తున్నది. ఈ హంతక నరమేధంలో ఖఇప్పటికే సుమారు 500 మందికి పైగా అమాయకపు ఆదివాసీ ప్రజలు మరణించారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఐఎఫ్ టీయూ ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు, మాజీ ఉపసర్పంచ్ పూనెం మోహన్ రావు, పూర్ణ చందర్, ఐలబోయిన నరేష్,

## ఘనంగా రైతు భరోసా సంబరాలు 16 కోట్ల 08 లక్షల నిధులు

*కొత్తగూడ జూన్ 03 ప్రభాత వార్త*

మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి పిలుపులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచనల మేరకు కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కోటి ముప్పై తొమ్మిది ఎకరాలకు సకాలంలో ప్రతి ఎకరాకు 6 వేల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశారు ఇట్టి రైతు భరోసా నిధులు అందించినందుకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ కమిటీ నాయకులు అన్ని గ్రామాల రైతు సోదరులు స్వచ్ఛందంగా ఇ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం !! ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కు,



తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులు పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు, రెవెన్యూ శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రైతు సోదరులు ప్రత్యేకంగా వారికి ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడ మండలం లో 16 కోట్ల 8 లక్షల రూపాయలు 9299 రైతన్నల ఖాతాదారులకు నేరుగా అకౌంట్లోకి జమ కావడంతో రాష్ట్ర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రైతన్నలు, ఆనంద వెల్లువలత్తి బాణాసంచా కాల్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మండల నాయకులు, కిసాన్ సెల్ విభాగం నాయకులకు మాజీ ప్రజాప్రతినిధులు మహిళలు పార్టీ శ్రేణులు కొత్తగూడ మండల రాష్ట్ర , జిల్లా మండల గ్రామ కమిటీ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ ఎండి వీసీ సజ్జనార్ కు వినతి

*కొత్తగూడ జూన్ 24 ప్రభాత వార్త*

మండలం లోని , వేలుబెల్లి గ్రామ ప్రజలకు, చుట్టుపక్కల గ్రామపంచాయతీలకు, తండాల ప్రజలు, ఉచిత బస్సు ప్రయాణము ఉపయోగించుకోవడంలేదని, నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ గారు వేలుబెల్లి గ్రామానికి చుట్టుపక్కల గ్రామాలకు ప్రజలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంలో నిరక్ష ్యం చేస్తున్నారని, ఇదే డిపో మేనేజర్ కు గతంలో ఫోన్ ఇన్ ప్రోగ్రాంలో గాను, ఇతర ప్రజలు కూడా మాకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని నర్సంపేట డిపో మేనేజర్ కు వినతిపత్రం ఇవ్వడం కూడా జరిగింది, ఫోన్ ఇన్ ప్రోగ్రాంలో డిపో మేనేజర్ గారికి స్వయంగా వేలుబెల్లి గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని విన్నవించడం జరిగింది. నర్సంపేట డిపో మేనేజర్ నిరక్ష ్యం



చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనార్ కు మంగళవారం డాక్టర్ సిహెచ్ రాములు, బొజ్జ ప్రణయ్ భాస్కర్, అక్కెల్లి చందు, మరియు వాళ్ళ స్నేహితులు కూడా అందరు కలిసి ఈరోజు బస్సు భవన్ హైదరాబాదు నందు వారి ఆఫీసు నందు కలిసి వినతి పత్రమును అందజేయడం జరిగింది. వారు తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## పని చేయని పంచాయతి ట్రాక్టర్

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*

ప్రతి నిత్యం గ్రామపంచాయతి పరిధిలో తడి పొడి చెత్త సేకరించి డంప్‌యార్డుకు తరలించాల్సిన ట్రాక్టర్ పని చేయకుండా మొరాయించడంతో నాలుగు మాసాలుగా అది మూలకు పడి ఉన్న పరిస్థితి మండలంలోని దామరవంచ గ్రామంలో నెలకొని ఉంది. గత ప్రభుత్వ హయాంలో పారిశుద్య నిర్వహణలో భాగంగా ప్రతి పంచాయతికి ఒక ట్రాక్టర్ ఇంజన్, ట్రాలీతో పాటు ఒక వాటర్ ట్యాంకర్ కూడా ఏర్పాటు చేసారు. ఏడాదిన్నర క్రితం వరకు వీటి నిర్వహణ తీరు బాగానే ఉన్నప్పటికీ ఆ తర్వాత పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. పంచాయతిలకు ఎన్నికలు సకాలంలో జరగక, పాలక వర్గాలు లేక, నిధులు జమ కాక వీటి నిర్వహణ భారం పంచాయతి కార్యాదర్శులపై పడింది. దీంతో ట్రాక్టర్ల నిర్వహణ కొంత ఇబ్బందికరంగా మారగా కొన్ని చోట్ల ఏదోవిధంగా ఇబ్బందులు పడి నెట్టుకొస్తున్నప్పటికీ కొన్ని చోట్ల అధిక వ్యయం భరించలేని పరిస్థితిలో ట్రాక్టర్ల సేవలు నిలిచిపోయాయి. దామరవంచ పంచాయతి ట్రాక్టర్ పరిస్థితి కూడా ఆ కోవలోకే చెందినట్లు తెలస్తున్నది. ట్రాక్టర్ ఇంజన్‌లో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా అది మూలకు పడిపోవడంతో గ్రామంలో చెత్త సేకరణ నిలిచిపోయింది. దీంతో గ్రామపంచాయతి ట్రాక్టర్ నిర్వహణ గురించి పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతి పనుల కన్నా ఎక్కువగా కొంతమంది తమ స్వంత పనులకు ట్రాక్టర్‌ను ఉపయోగించడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపిస్తున్నారు. కాగా ఇంజన్‌ను మరమ్మతు చేయించడానికి రూ.లక్ష వరకు ఖర్చవుతుందంటున్నారని, ప్రస్తుతం ఆ మేరకు నిధులు అందుబాటులో లేని కారణంగా మరమ్మతులు చేయించలేకపోతున్నామని పంచాయతి కార్యదర్శి రజొద్దీన్ 'ప్రభాతవార్త' కు తెలిపారు. వీధుల్లో శుభ్రం చేసిన చెత్తను ఊడ్చి అక్కడే కుప్పలుగా చేసి నిప్పంటిస్తున్నామని, నిధులు రాగానే ట్రాక్టర్ ఇంజన్‌కు మరమ్మతులు చేయించి ఇంటింటికి చెత్త సేకరణ పునరుద్ధరిస్తామని తెలిపారు.

## దళిత జర్నలిస్ట్ సంఘ అధ్యక్షుడిగా వెంకటేష్

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*

దళిత జర్నలిస్టుల సంఘం మండలశాఖ అధ్యక్షుడిగా గూడూరుకు చెందిన దినపత్రిక విలేకరి ఎల్లెంకి వెంకటేష్ నియామకమయ్యారు. మహబూబాబాద్‌లో దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో గూడూరు మండలశాఖ కార్యవర్గాన్ని ఎన్ను కున్నట్లు వెంకటేష్ తెలిపారు. తనతో పాటు మరో ముగ్గురికి ఈ కమిటీలో అవకాశం కల్పించినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా భాధ్యులకు వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.




## అమెరికా సామ్రాజ్యవాద దాడులపై నిరసన

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*




ఇరాన్‌పై అమెరికా దాడులను ఖండిస్తూ ఎంసిపిఐయు ఆధ్వర్యంలో గూడూరులో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు పట్టణంలోని ప్రధాన రహదారిపై నినదిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ఇంచార్జి గోనె కుమారస్వామి మాట్లాడుతూ ఇరాన్‌పై దాడులు చేస్తున్న అమెరికా ఆ దేశ ప్రజలను చంపడం దుర్మార్గ చర్య అన్నారు. ఈ మధ్య కాలంలో పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను కూడా తమ పార్టీ ఖండిస్తున్నదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా శాంతిని నెలకొల్పాలని తమ పార్టీ కోరకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు కంచ వెంకన్న, నూకల ఉపేందర్, ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య, రామ్మోహనచారి, బందెల వీరస్వామి పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*



రైతు భరోసా విడుదల చేసి రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపిన సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రూ. 9 వందల కోట్లు విడుదల చేయడం హర్షణీయమని నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్‌కు కూడా కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి కూడా పాలభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, మండల యూత్ ప్రసిడెంట్ మధు, బుడిగె సతీష్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణి

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గూడూరు ఎస్సీ కాలనీ వాసి, పంచాయతి పారిశుద్య కార్మికుడు కొమ్ముల వెంకన్న కుటుంబ సభ్యులను విశ్రాంత ఉద్యోగి నాయిని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా దశదిన ఖర్మల నిమిత్తం బియ్యం సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు చీదురు వెంకన్నతో పాటు ఆ కాలనీ వాసులు పలువురు పాల్గొన్నారు.

# 30న జరిగే శ్రీజగన్నాథ స్వామి రథయాత్రకు తరలిరండి

జనగామ కల్చరల్, జూన్ 24 (ప్రభాతవార్త) : ఈనెల 30న జనగామ పట్టణంలో నిర్వహించే శ్రీ జగన్నాథస్వామి రథయాత్రకు భక్తులు అధికసంఖ్యలో తరలి జయప్రదం చేయాలని ఇస్కాన్ హరేకృష్ణ హరేరామ భక్తబృందం గీతాశ్రమం అధ్యక్షులు ధనుంజయ పండిత్ దాస్ మంగళవారం నిర్వహించిన సమావేశంలో పిలుపునిచ్చారు. జనగామలో ఈ సంవత్సరం శ్రీ జగన్నాథస్వామి రథయాత్ర ఇస్కాన్ గీతాశ్రమం జనగామ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర అందరికీ శుభాలను కలుగచేస్తుందని, శ్రీ జగన్నాథస్వామి రథయాత్ర సేవలో పాల్గొన్న వారికి మరో జన్మ ఉండదని, ముక్తి లభిస్తుందని శాస్త్రంలలో చెప్పబడిందన్నారు. అందుకే పూరీధామంలో లక్షలమంది భక్తులు శ్రీ జగన్నాథస్వామి రథయాత్రలో పాల్గొంటారన్నారు. అటువంటి పవిత్రమైన శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మన



జనగామలో జరుపుకుని జనగామ పరిసర ప్రాంతాల ప్రజలందరినీ రథంలాగే సేవలో పాల్గొనేలా రథయాత్ర కార్యక్రమం జరిపించే సేవలో మనం భాగస్వాములం అవడం మన అదృష్టంగా భావించాలన్నారు. శ్రీ జగన్నాథస్వామి, శ్రీ బలభద్ర, సుభద్ర మయ్యాలు మన గీతాశ్రమం కృష్ణ మందిరం, జనగామలో కొలువై ఉన్నారన్నారు. కావున మనం ఎవరికి వారము మన స్వంత ఉత్సవంలా భావించి, ప్రతీఒక్కరం ఒక్కో కార్యకర్తగా మారి శ్రీ జగన్నాథస్వామి రథయాత్రను వైభవంగా జరుపుకుందామని పిలుపునిచ్చారు. ఆనంద కరమైన ఉత్సవంను రథంమీద ఉన్న శ్రీ జగన్నాథస్వామిని వేలాది మంది భక్తులు దర్శించుకుంటారన్నారు. అందరూ హరినామ సంకీర్తనలు చేస్తూ, నృత్యములు చేస్తూ చాలా దివ్యమైన ఆనందం కలిగించే ఉత్సవమన్నారు. ప్రతీ సంవత్సరం ఆశాడమాసంలో జరుపుకునే ఉత్సవం ఇది అని, రథయాత్రలో పాల్గొనే భక్తులందరికీ ముక్తి లభిస్తుందని శాస్త్రం చెబుతోందన్నారు. ఈ రథయాత్ర ఈనెల 30వ తేదీన సోమవారం సాయంత్రం 4గంటల నుండి జనగామ బస్టాండ్ చౌరస్తా నుండి ప్రారంభమై నెహ్రూపార్క్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు జరుగుతుందన్నారు. రథయాత్రలోపాల్గొన్న భక్తులందరికీ ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. సమావేశంలో రాపోలు పాండరివురిదాస్, ఎన్.పరంధాం, దోర్నాల సురేందర్, కుడితాల బాలరాజు, బచ్చు బాలనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, జూన్ 24, (ప్రభాతవార్త) రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చి రైతన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు 15000 చొప్పున ఇస్తామని చెప్పి 12000కి పరిమితం చేయడం మోసం చేయడమేనని అన్నారు. గత వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి, యాసంగిలో ఎగ్గొట్టి, ఓట్ల



కోసం ఇప్పుడు విజయోత్సవాల పేరిట సంబరాలు జరపడం రైతులను మోసం చేయడమే అన్నారు. రైతులకు ఏం చేశావని సంబరాలు చేస్తున్నారు అనేది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకు కౌలు రైతులకు, రైతు భరోసా ఇవ్వనందుకు రైతు కూలీలందరికి ఆత్మీయ భరోసా అని ఇవ్వకుండా మోసం చేసినందుకా రుణమాఫీ చారణ చేసి బారణ మందిని మోసం చేసినందుకా అన్నారు. అన్ని పంటలకు బోనస్ అని, సన్నాలకే పరిమితం చేసిందన్నారు. ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలన్నారు.

# రైతును రాజును చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నెక్కొండ, జూన్ 24, (ప్రభాతవార్త) రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజును చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం నెక్కొండ రైతు వేదిక వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్‌లు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పనిచేస్తుందని తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా సహాయం రైతులకు అందించడంతో పాటు రైతులకు రుణమాఫీ లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతూ రైతులకు పంట పెట్టుబడి కోసం



ఆర్థిక సహాయం అందించడం వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను ప్రోత్సహించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల్, సోషల్‌మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై.లక్ష్మణ, ఇనుగాల శ్రీనివాస్‌రెడ్డి, ఈదునూరి ప్రభాకర్, పలనం రాములు, హుక్యా, మిట్టు, బాదవత్ సూరయ్య, బానోతు చిన్న, ఇటికాల సంజీవ, మెండ రవి, తిరునాత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఖానాపురం, జూన్ 24, (ప్రభాతవార్త) సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.సాంబ శివరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.జ్యోతిలు అన్నారు. మంగళవారం ఎం ఎల్‌హెచ్‌పిలో డా.సునిత ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. సీజన్‌కు అనుకూలం గా సంక్రమిత వ్యాదులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, నీళ్ల విరేచ నాలు, బంక విరోచనాలు, రక్త విరేచనాలు జ్వ రం మొదలగు వ్యాదులు వచ్చే అవకాశం ఎక్కు వగా ఉంటుందని కాబట్టి ప్రజలు వ్యక్తిగత పరిశు భ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలుషి తము గాని ఆహారము, నీరు తీసుకోవాలని తెలి పారు. దోమలు పుట్టకుండా, పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాదులకు గురికాకుండా



ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డెమో అనిల్‌కుమార్, సిహెచ్‌వో రాజయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ ఎడ్యుకేటర్ వ సంత,సెక్రటరీ అనిత,ఆరోగ్యపర్యవేక్షకులు దామో దర్‌రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, కనకలక్ష్మి, సుజాత, సుజాత, చిట్టి పద్మ, పాల్గొన్నారు.

# తెలంగాణలో వ్యవసాయం పండగే

## - జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



బచ్చన్నపేట, జూన్ 24 (ప్రభాతవార్త) : తెలంగాణలో వ్యవసాయం దండుగ కాదు.. పండుగ చేయాలన్న ఆలోచన మేరకు రికార్డు సమయం 9రోజుల్లో పెట్టుబడి సాయంగా దాదాపు 9వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు విడుదల చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. రైతు భరోసా విడుదలకు తొలిరోజున ఏవిధంగా రైతు వేదికల ద్వారా లక్షలాది మంది రైతుల సమక్షంలో కార్యక్రమం జరిపినట్లుగానే చివరి చెల్లింపు సందర్భం రోజున కూడా రాష్ట్ర వ్యాప్ వ్యాప్తంగా రైతు వేదికలలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారని అన్నారు. వచ్చే డిసెంబర్ 9వ తేదీలోపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం వీసీల ద్వారా వెల్లడించారు. రైతులకు అందగా రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు మంత్రివర్గ సభ్యులు రైతుల పక్షాన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఫణి కిషోర్, ఎంపీడీవో రఘురామకృష్ణ, విద్యుత్ శాఖ అధికారులు ఏ డీ వేణుగోపాల్ , వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి అధికారులు , పంచాయతీ కార్యదర్శులు, పలు గ్రామాల రైతులు పలువురు పాల్గొన్నారు,

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



బచ్చన్నపేట, జూన్ 24 (ప్రభాతవార్త) : పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సిఎంఆర్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మల్లారెడ్డి, నాయకులు జంగిటి విద్యానాథ్, బాలకిషన్ గౌడ్, మసూద్, దత్తపు నరేష్, డైరెక్టర్ నిమ్మల కరుణాకర్‌రెడ్డి, దిడిగె రమేష్, నారాయణ రెడ్డి, గిద్దెల రమేష్, గొలిబుచ్చిరాజు, దాచపెల్లి నర్సింగరావు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్, ఎస్టీసెల్, బిసిసెల్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

నర్సంపేట, జూన్ 24, (ప్రభాతవార్త)



సమాజంలో ఎలాంటి డ్రగ్స్ లేకుండా వాటి నివారణకు కృషి చేసి డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక ఏసిపి రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో మాదకద్రవ్య నిరోధ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో టూకే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక వరంగల్ రోడ్డు నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ సమాజంలో యువకులు, ఇతర వ్యక్తులు డ్రగ్స్‌కు అలవాటుపడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మాదక ద్రవ్యాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని వాటిని నిర్మూళించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు విక్రయించినట్లు కాని, డ్రగ్స్ వాడినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, పట్టణ సిఐ రఘుపతిరెడ్డి, దుగ్గొండి సీఐ సాయిరమణ, స్థానిక ఎస్ఐలు పోలీస్‌సిబ్బందితో పాటు ప్రముఖ వైద్యులు డా.గోపాల్, డా.జయుడు తదితరులు పాల్గొన్నారు.